నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 3 ఏప్రిల్ 2023

కార్మిక, రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలి



నవ తెలంగాణ- గజ్వేల్ : కార్మిక, రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగుతున్న కార్మిక కిసాన్ సంఘర్ష్ ర్యాలీకి బయల్దేరినట్లు తెలిపారు. ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ ఆలిండియా కిసాన్ సభ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద జరుగు కార్మిక కిసాన్ సంఘర్ష్ ర్యాలీకి గజ్వేల్ ప్రాంతం నుంచి నాయకులు వేణుగోపాల్, వెంకటేష్, నరసింహారెడ్డి, రమేష్, రంగారెడ్డి, బాబురావు, ఎల్లయ్య, మల్లేశం బయలుదేరి వెళ్లినట్లు చెప్పారు. ఈ నెల 5న 10 లక్షల మందితో జంతర్ మంతర్ వద్ద భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. సీ ఐ టీ యూ నాయకులు రంగారెడ్డి , బాబురావు ,ఎల్లం, మల్లేశం రైతు సంఘం నాయకులు హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్ని మభ్యపెడుతూ రాజకీయాలు చేయొద్దు



నవతెలంగాణ దుబ్బాకరూరల్ : బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను మభ్యపెడుతూ అటు ప్రజలకు, ఇటు యువకులను ఆగం చేస్తున్నాయని డీసీసీ కార్యదర్శి ఏలూరు కమలాకర్ ఆరోపించారు. అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలోని పోతారెడ్డి పెట గ్రామంలో ఆదివారం ఏలూరు కమలాకర్ గారి ఆధ్వర్యంలో ఇటీవల బిజెపిలో వెళ్లిన యువతకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలను ప్రలోభాలకు మభ్యపెట్టి పార్టీ కండువాలు మార్చడం కాదు అని? ప్రజల మనుసు గెలవాలని బీఆర్ఎస్ ఎంపీ , బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువకులను ప్రలోభాలకు గురి చేసి అభివృద్ధిని పక్కన పెట్టి ఆగమాగం చేస్తూ అవకాశా రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు.రెండు పార్టీలు అబివృద్ధి లో పోటీ పడాలని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిని పరిశ్రమలు ప్రజెంట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మ్యాదరి కిషోర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాళిదాసు రజక ఉప్పరి యాదయ్య సిద్ధిరాములు దేవర మైపాల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా మామిడి మోహన్‌రెడ్డి



నవ తెలంగాణ రాయపోల్

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మండలంలో కార్యకర్తలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారని ఎల్కల్ ఎంపీటీసీ పిట్ల వెంకటయ్య అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తాటికొండ కృష్ణ కుటుంబం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి గౌడ్, ప్రజా హిత ఫౌండేషన్ సభ్యులు తుప్పతి ప్రవీణ్, తుడుం ప్రశాంత్, తుప్పతి కుమార్, నవీన్, రతన్, శ్రీనివాస్, నర్సింలు, రమేష్ పాల్గొన్నారు.

సహాయం చేసే గుణముండాలి



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ గ్రామానికి చెందిన సుమేదా, నిమ్మని, శంకర్, ఇసాన్ లు హైదరాబాద్ నివాసం ఉంటున్నారు కాగా ఆదివారం బీద ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో జగదేవపూర్ గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు బియ్యం, కిరణం సరుకులు, రూ.600 అందించారు. ఒక్కో కుటుంబానికి సుమారు రూ.10 వేల సాయం అందించారు. సేవా చేయాలనే తపన ఉండాలి కానీ చిన్న పెద్ద సహాయం కాదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు పంతులు, సుదీరా, కమలమ్మ, రాజు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

గిరిజన జాతి అభివృద్ధికి తోడ్పడుతూ, బంజారా జాతిని జాగృత పరుస్తూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గుగులోతూ రాజు నాయక్ జన్మదిన పురస్కరించుకొని గిరిజన సంఘాల నాయకులు ఆదివారం ప్రభుత్వం ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో గిరిజన నాయకుల సమక్షంలో రాజు నాయక్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. భూక్య వీరన్న నాయక్, భూక్య తిరుపతి నాయక్, మాలోతు సత్యం నాయక్, భూక్య మోతిలాల్ నాయక్, శ్రీనివాస్ నాయక్, లంబడా ఐక్యవేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూక్య కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళి



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

సర్దార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతిని గౌడ సంఘం నాయకులు ఆదివారం నిర్వహించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయం నుంచి మహమ్మదాపూర్ లోని కొమ్ము గుట్ట సర్వాయి పాపన్న విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సర్వాయి పాపన్నకు గౌడ సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్ సిద్దిపేట జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్,చిగురుమామిడి మండలం అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి , మాజీ సర్పంచ్ బొంగు శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల అధ్యక్షులు ముంజ కుమార్ గౌడ్, జాగిరి దేవేందర్ గౌడ్ మార్క చంద్రయ్య బొమ్మగాని రజినీకాంత్, మాటూరి ప్రేమ్ గౌడ్, పరశురాం గౌడ్, ఆకుల రాజయ్య గౌడ్, నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

అనుబంధాలకు బలగం నిదర్శనం



నవతెలంగాణ-తొగుట

మానవ సంబంధాలు తెగిపోతున్న నేటి సమాజంలో కుటుంబ అనుబంధాల గురించి తెలియజెప్పే గొప్ప సినిమా బలగం అని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి వెంకట్రావుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు సహకారంతో ప్రజలకు బలగం చిత్రం ప్రదర్శించారు. చివరి 15 నిమిషాలు కన్నీటి పర్యంతమయ్యారు. అందరూ కలిసి మెలిసి ఉంటేనే పెద్దల ఆత్మలకు శాంతి చేకూరుతాయని వివరించారు.

నేటి నుంచే పది పరీక్షలు

- ఈ నెల 11వ తేదీ వరకు ఎక్షామ్ షెడ్యూల్ • ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్లు
- సంగారెడ్డిలో 21413 మంది, మెదక్‌లో 10700 మంది, సిద్దిపేటలో 15652 మంది విద్యార్థులు
- ఉచిత ఆర్టీసీ రవాణా సదుపాయం • విద్యార్థులకు ఆల్‌దిబెస్ట్ చెప్పిన మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పదో తరగతి వార్షిక పరీక్షల్ని పకడ్బందిగా నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఇంటర్ పరీక్షలు ముగిశాయి. పదో తరగతి పరీక్షల్ని కూడా ప్రశాంత వాతావరణంలో గట్టి నిఘా మధ్య నిర్వహించేందుకు మూడు జిల్లాల విద్యా శాఖ అధికారులు సన్నద్ధం చేశారు. పరీక్షా కేంద్రాల్ని గుర్తించి అక్కడ అవసరమైన సదుపాయాల్ని కల్పించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. జిరాక్స్ సెంటర్లన్నీ మూసి వేయాలని ఇప్పటికే ఆదేశాలిచ్చారు. విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు. విద్యార్థులు ఏలాంటి వత్తిళ్లకు గురికాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి హరీశ్‌రావు మూడు జిల్లాల విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 3 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులు సోమవారం పరీక్షలకు హాజరుకానున్నారు. కరోనా తర్వాత పేపర్ మోడల్ మారినందున విద్యార్థులు కన్‌ఫ్యూజ్ కాకుండా ముందే పరీక్షా విధానం, ప్రశ్నాపత్రాలపై అవగహన కల్పించారు.

నేటి నుంచి పరీక్షలు షురూ

పదో తరగతి పరీక్షలకు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లాలో 118 పరీక్షా కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. వీటిల్లో 21413 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న 488 ఉన్నత పాఠశాలల నుంచి 15652 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 14186 మంది విద్యార్థులున్నారు. వీరిలో బాలికలు 7206 మంది, బాలురు 6980 మంది వి ద్యార్థులున్నారు. కోసం జిల్లా వ్యాప్తంగా 84 పరీక్షా కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 10700 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో బాలురు 5347 మంది ఉండగా బాలికలు 5353 మంది ఉన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు రవాణా సదుపాయం కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే ఉచిత అవకాశం కల్పించారు. విద్యార్థులు ఇంటి నుంచి పరీక్షా కేంద్రానికి వెళ్లేందుకు ఆ రూట్‌లో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే హాల్‌టికెట్ చూపించాలి. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని పలు ఆర్టీసీ డిపోల్లో నడిచే బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించే అవకాశమిచ్చారు. జహీరాబాద్, నారాయణఖేడ్, పటాన్‌చెరు, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట డిపోల్లోంచి ఊర్ల నుంచి మండల, పట్టణ కేంద్రాలకు విద్యార్థులు పరీక్షా సమయానికి చేరుకునేందుకు వీలుగా ఆర్టీసీ బస్సుల్ని నడిపేందుకు అధికారులు ఏర్పాటు చేశారు.

144 సెక్షన్ అమలు

పదో తరగతి పరీక్షలు జరుగుతున్నందున పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని మూడు జిల్లాల ఎస్పీలు ప్రకటించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్షా పత్రాల తరలింపు, పరీక్ష నిర్వహణ పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. అదే విధంగా పరీక్షా కేంద్రాలున్న ప్రాంతాల్లో జీరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఏలాంటి మాస్‌కాపింగ్‌కు అవకాశం లేకుండా ఉండేందుకు జీరాక్స్ సెంటర్లు, ఇంటర్‌నెట్ సెంటర్లను ఉదయం నుంచి పరీక్ష ముగిసే వరకు పూర్తిగా మూసివేయనున్నారు.

మానసిక వత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయండి



పరీక్షలకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులు ఏలాంటి మానసిక వత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయండీ. పరీక్షా కేంద్రాలతో పాటు అవసరమైన సదుపాయాల్ని కల్పించాం. పరీక్షా కేంద్రాల్లో రూంకు 20 మంది వరకు ఉండే విధంగా చూశాం. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు చర్యలు తీసుకున్నాం. రెవెన్యూ, పోలీస్ ఇతర శాఖల సమన్వయంతో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాం.

- రాధాకిషన్, మెదక్ డీఈఓ

జిల్లా.. గోదారి జలాలు.. రైలు మన కల

- గులాబీ జెండాకు కంచుకోట నారాయణరావుపేట
- కాలేశ్వరం నీళ్లతో మండు ఎండలో మత్తడి
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు







నవతెలంగాణ - సిద్దిపేట

'సిద్దిపేటను జిల్లాగా మార్చుకోవాలని, గోదావరి జలాలను జిల్లాకు తెచ్చుకోవాలని, రైలు తీసుకురావాలని మన కలగా ఉండేది. నేడు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జిల్లాగా మార్చుకొని, గోదావరి జలాలు తెచ్చుకున్నామని, మరో రెండు నెలల్లో సిద్దిపేటకు రైలు వస్తుంది' అని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం నారాయణరావుపేట మండలం బంజరుపల్లి బుగ్గరాజేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, జెడ్పీ చైర్మన్ రోజాశర్మ తో కలిసి ఆయన పాల్గొన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాలయం లో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గులాబీ జెండాకు కంచుకోట నారాయణరావుపేట అన్నారు. మండు వేసవిలో చెరువులు మత్తడి దూకడం అనేది కలని, ఆ రోజుల్లో బతుకమ్మ వేయడానికి గుంతలు తీసి నీళ్లు పోసి వేసేవాళ్లమని అన్నారు. కలలో కూడా ఊహించలేని పనులు నేడు తెలంగాణలో జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్ల నుంచి తాగునీరు, సాగునీరు ఇవ్వలేదని అన్నారు. మహారాష్ట్ర నుంచి 150 మంది రైతుల బృందం మన ప్రాజెక్టులు చూడడానికి వచ్చారని, దేశంలోని రైతులు నేడు కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అదానీ అప్పు 16 వేల కోట్ల రూపాయలను మాపి చేసిందని, రైతుల కోసం కరెంట్ కొనుగోలు చేసి మన ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల నారాయణరావుపేట మండల కలను కేసీఆర్ తో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దేశంలో 16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే బీజేపీ ఏమీ చేస్తుందన్నారు. పేపర్ లీకేజీ ప్రతిపక్షాలు బయట పెట్టలేదని, తెలంగాణ ప్రభుత్వమే గుర్తించిందని, దోషులపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. 80 వేల ఉద్యోగాలు 6 నెలల్లో భర్తీ చేస్తామన్నారు. ప్రతి పక్షాల మాటలు నిరుద్యోగులు నమ్మొద్దన్నారు. వారిని నమ్మితే నడి సముద్రంలో మునిగినట్టే అన్నారు. కార్యకర్తలకు కష్టం వస్తే నేను కాపాడుకుంటానని, మీ ఇంటిలో తండ్రిగా, పెద్దన్నగా, మీ తమ్ముడిగా, కొడుకుగా మీ వెంట ఉంటానని, మీరు లేకుంటే నేను, పార్టీ లేదన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎంపీపీ బాలకృష్ణ, జెడ్పిటిసి కుంభాల లక్ష్మీ, వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు ఎల్లయ్య, వివిధ గ్రామ సర్పంచ్ లు,ఎంపిటిసి లు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కితాబిచ్చిన మహారాష్ట్ర రైతు బృందం

నవతెలంగాణ-నంగునూరు : ఆప్కా బహుత్ ఖుష్ సర్కారు హై! కేసీఆర్ సాబ్ కే సోచాయి అచ్చాహై! అంటూ మహారాష్ట్ర రైతుల బృందం కితాబిచ్చింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కార్ రైతు పక్షపాతిగా పని చేస్తూ కాళేశ్వరం జలాలను మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సాగు నీరు రూపంలో అందించారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు మహారాష్ట్ర రైతుల బృందానికి వివరించారు. ఆదివారం నంగునూరు మండలం ఘనపూర్ పెద్దవాగుపై మండుటెండలో మత్తడి దుంకుతున్న చెక్ డ్యాములను మహారాష్ట్ర రైతులతో కలిసి సందర్శించి వారితో మాటామంతి కలిపారు. భూగర్భ జలాల పెంపు కోసం పెద్ద వాగుపై చెక్ డ్యామ్ విరివిగా నిర్మించామని చెప్పారు. తెలంగాణలో రైతు చనిపోతే రైతు బీమా కింద రూ.5 లక్షల ఆర్థిక సాయం, ప్రతి రైతుకు రైతు బంధు కింద ఎకరాకు యేటా రూ.10వేలు చొప్పున పంట పెట్టుబడి కింద ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఏర్పడక ముందు అనేక మంది రైతులు బోర్లు వేసి నష్టాలకు గురై ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అలాంటి పరిస్థితి లేదని, రెండు పంటలకు సాగు నీరు అందించడంతో పాటు రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో కాళేశ్వరం నీళ్లు వచ్చిన తర్వాత రైతులు వలసలు తగ్గిపోయి సాగుపై దృష్టి పెట్టారని తెలిపారు. అత్యధికంగా వరి సాగు చేస్తున్న రాష్ట్రము తెలంగాణ అని చెప్పారు. దేశం మొత్తంలో 97 లక్షల వరి సాగు చేస్తే 56 లక్షల ఎకరాలు ఒక తెలంగాలోనే రైతులు పండిస్తున్నారని తెలిపారు. తర్వాత స్థానంలో ఇప్పుడు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్టు చెప్పారు. ఆరోగ్య పరిరక్షణలో తమ రాష్ట్రమే నాణ్యమైన ఉచిత ప్రభుత్వ వైద్యం అందిస్తున్నామని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అతిపెద్ద ప్రాజెక్టు మల్లన్న సాగరని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 4, 5 దేశాల నుంచి నీటిని ఎత్తిపోతల కోసం పంపులను తెప్పించడం జరిగిందన్నారు. మహారాష్ట్రలో కరెంటు మంజూరులో భాగంగా విద్యుత్ స్తంభానికి రూ.10వేలు, ట్రాన్స్ఫార్మర్ కు రూ.15 వేలు చెల్లిస్తేనే కరెంటు సరఫరా చేస్తారని మహారాష్ట్ర రైతులు మంత్రికి వివరించారు.

మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను స్వాగతిస్తున్నాం

సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహారాష్ట్రలో అధికారంలోకి రావటానికి తమ వంతు కృషి చేస్తామని ఆ రాష్ట్రానికి చెందిన రైతులు తెలిపారు. రాష్ట్రంలో కిసాన్ కు సంబంధించి మంచి పథకాలు అమలు చేస్తున్నారు. మా రాష్టంలో బీఆర్ఎస్ పార్టీ కావాలని అక్కడి రైతులు మంత్రి హరీశ్ రావును కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ విఠల్, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య, సర్పంచ్ రజిత తిరుపతి, భిక్షపతి నాయక్, కిష్టారెడ్డి, రామాచారి పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం సాయంత్రం జరిగిన అన్యువల్ డే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో చదువులు 9500 కోట్లతో అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం చదువును అందించేందుకు ముఖ్యమంత్రి ఎంతో కృషి చేశారని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలో చదివే స్తోమత లేని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలను ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రిది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంత చక్కగా ఇంగ్లీష్ మాట్లాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. పిల్లలను అద్భుతంగా తయారుచేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకొస్తున్న ఆధ్యాపక బృందానికి అభినందనలను తెలిపారు. నాంచార్ పల్లి ప్రభుత్వ పాఠశాలకు తన నా వంతుగా ఏ రకమైన సహాయ సహకారాన్ని అందిస్తామని తెలిపారు.విద్యార్థులను చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రభుత్వ పాఠశాలలు ముందంజలో ఉంచుతున్నాయని అన్నారు. గ్రామ ప్రజా ప్రతినిధులు కోరినట్టుగా గ్రామ పరిధిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో పాటు నాగులబండ గుడికి 25 లక్షల రూపాయల నిధులను కూడా సాంక్షన్ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని మంత్రి హరీష్ రావుకు సోది చెప్పిన తీరు పలువురిని ఆకట్టుకుంది మంత్రి విద్యార్థిని చూస్తూ మురిసిపోతూ దగ్గరికి తీసుకున్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ ,సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ కల్పనా నర్సింలు, ఎంపీటీసీ బోనాల రంగం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి ఉపాధ్యాయులు రవీ, మల్లికార్జున్ రెడ్డి, దేవరాజ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇలాకాలో భగ్గుమన్న అంతర్గత కుమ్ములాటలు



నవ తెలంగాణ-మెదక్‌డెస్క్

కొండపాక మండల పరిధిలోని దుద్దెడ వైష్ణవి గార్డెన్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కొంత కాలంగా పార్టీలో నివురు గప్పిన నిప్పులా ఉన్న అంతర్గత కుమ్ములాటలు ఒక్కసారి భగ్గుమన్నాయి. ఆధిపత్యం పోరు తో ఒకరికి ఒకరు పడక పోవడంతో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ నువ్వానేనా అనే ధోరణితో వ్యవహరించారు. నాయకులు కార్యకర్తల మధ్య గలటా జరగగా ఈ సమావేశానికి ముఖ్య ఆతిథులుగా హాజరై వంటేరు ప్రతాప్ రెడ్డి జోక్యం చేసుకోవడంతో ఆయన పైన కూడా కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు. సమన్వయంతో పని చేయ్యలి అనీ వారించారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శమని సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలోనూ కనిపిస్తుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జి బోడకుంట్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం రోజున దుద్దెడ వైష్ణవి గార్డెన్ లో నిర్వహించిన మండల స్థాయి ఆత్మీయా సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏ ప్రభుత్వాలు ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమాలు ప్రతి ఇంటిలోనూ కనిపిస్తాయని పార్టీ సంక్షేమ పథకాలు మళ్లీ పార్టీని గెలిపిస్తాయని కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం ప్రతి ఇంటింటికి తిరిగి అందించిన సంక్షేమ పథకాలను తెలియజేయాలన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ పథకాలు అత్యధికంగా నియోజకవర్గంలో అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ సమపాలలో జరుగుతున్న దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. కార్యకర్తలు, నాయకులు కలిసి మెలిసిగా పని చేస్తే మరోసారి విజయం బీఆర్ఏ దే అని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న పథకాలను వివరించి చెబితే పార్టీకి బలం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడపు భూం రెడ్డి , ఎన్ ఆర్ ఈ జి ఎస్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ రవీందర్, ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య వైస్ ఎం పి పి దేవి రవీందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ రవీందర్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మహాదేవ్ గౌడ్ చిట్టి మాధురి చింతల సాయిబాబా రాధా కిషన్ రెడ్డి భారత జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అనంతల ప్రశాంత్ రామకృష్ణారెడ్డి ఆరుట్ల కనకయ్య మంచాల కనక రాములు భారత వివిధ గ్రామల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నసాగర్‌ను పరిశీలించిన రైతులు





నవతెలంగాణ-తొగుట

'తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా పచ్చని పంటలు కనిపిస్తున్నాయి. నిండిన చెరువు, కుంటలు, వాగు వంకలు కనిపిస్తున్నాయి' అని మహారాష్ట్ర రైతులు ప్రశంసించారు. ఆదివారం మహారాష్ట్రకు చెందిన 120 మంది రైతులు, ప్రతినిధుల బృందం మల్లన్నసాగర్ పంప్ హౌజ్, కట్టను పరిశీలించారు. కరువు కాలంలో మల్లన్న సాగర్ నీళ్లను చూసి హర్షం వ్యక్తం చేశారు. అఫ్ బాత్ కిసాన్ సర్కార్, తుమ్ ఆగే బడో, హమ్ తుమారే సాథ్ రహే, కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వం దేశానికి అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ఈఎన్సీ హరిరామ్ పంప్ హౌస్ లో కాళేశ్వరం ప్రాజెక్టు ను పటం ద్వారా చూపిస్తూ ప్రాజెక్టు విశే షాలను సంపూర్ణంగా వివరించారు. మేడిగడ్డ వద్ద మొదలైన ప్రాజెక్టు 10 పంప్ హౌజ్ ద్వారా 420 మీటర్ల ఎత్తు నుండి వందల కిలో మీటర్ల నుంచి మల్లన్నసాగర్ తీసుకురావడం సంతోష కరమన్నారు. మేడిగడ్డ, అన్నారం, సందిళ్ల, గాయత్రి, అన్నపూర్ణ, ఎమ్మెమ్మార్, అనంతగిరి, రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్ వరకు గోదావరి నీళ్లను తరలించారని తెలిపారు. మూడున్నర ఏళ్లలో ప్రాజెక్టు నిర్మాణం చేయడంపై ప్రశంసించారు. దేశంలో అతిపెద్ద భారీ నీటిపారుదల ఎత్తిపోతల ప్రాజెక్టు మల్లన్నసాగర్ ఈ ఎన్సీ హరిరామ్ వివరించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం 8 గ్రామాలు, 17 వేల ఎకరాలు ముంపునకు గురయ్యాయని, 22.8 కిలోమీటర్ల చుట్టూ మల్లన్న సాగర్ కట్టను నిర్మించారని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 12 టీఎంసీల నీళ్లు నిలువ ఉన్నా యని చెప్పారు. కృత్రిమంగా ఏర్పాటు చేసిన ప్రాజె క్టును చూసి రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలతో కళకళలాడుతున్నాయని, ఈ తరహా దేశమంతా కావాలంటే, దేశం పచ్చగా ఉండాలంటే సీఎం కేసీఆర్ దేశానికి నాయకత్వం వహించాలని రైతు ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పంప్‌హౌస్, మల్లన్న సాగర్ కట్ట మీద సెల్ఫీలు దిగడానికి రైతు సంఘాల ప్రతినిధులు పోటీ పడ్డారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉండటం వారి అదృష్టమన్నారు. కార్య క్రమంలో మహారాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు మానిక్ కథం, కిసాన్ సెల్ యూత్ అధ్యక్షులు సుధీర్ బిందు, నందేడ్ జిల్లా కిసాన్ సెల్ యూత్ అధ్యక్షులు నవీన్ పాటిల్, ఎమ్మెల్సీ దండె విఠల్, మల్లన్న సాగర్ ఎస్ఈ వేణు, ఈఈలు సాయిబాబా, వెంకటేశ్వరావు, డీఈలు శ్రీనివాస్, దయాకర్, రమేష్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, రైతు బంధు అధ్యక్షులు బోధనం కనకయ్య, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు చిక్కుడు రమేష్, లింగాల స్వామి పాల్గొన్నారు.

మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాజర్ష షా



నవతెలంగాణ మెదక్ రూరల్

సమాజం కోసం పాటుపడిన మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక పసుపులేరు వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గౌడ్ సంఘం నాయకులతో కలిసి కలెక్టర్ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచి సంకల్పంతో పనిచేస్తే ఏ స్థాయికైనా వెళ్లవచ్చని పాపన్న నిరూపించారని తెలిపారు. మునిపసిపల్ చైర్మన్ చంద్ర పాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు రమణ గౌడ్, మెదక్ పట్టాన గౌడ్ సంఘం అధ్యక్షులు కృష్ణ గౌడ్, బి.సి. అభివృద్ధి అధికారి కేశూరం, ఆబ్కారీ సూపరింటెండెంట్ రజాక్, సహాయ బి.సి.అభివృద్ధి అధికారి నాగరాజు గౌడ్, గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- మృతి, మరొకరి పరిస్థితి విషమం
- విందు వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఘటన



నవతెలంగాణ- కొల్చారం

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ శివారులోని మెదక్- హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. ఘటనా స్థలికి మెదక్ రూరల్ సీఐ విజయ్, కొల్చారం ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మణికొండ శివపురి కాలనీకి చెందిన మహమ్మద్ అతీర్ ఖాన్, మరో యువతితో కలిసి మెదక్‌లో తమ బంధువుల ఇంట్లో జరిగిన ఓ ఫంక్షన్‌కు శనివారం వెళ్లారు. వారిద్దరూ ఆదివారం తిరుగు ప్రయాణం హైదరాబాద్ వైపు వెళ్తుండగా కిష్టాపూర్ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న మహమ్మద్ ఖదీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మహిళకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మహిళ వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది. తీవ్రంగా గాయపడిన మహిళను 108 సహాయంతో చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


అందోల్ తిరుమల ఫౌండేషన్‌కు ఉగాది మహానంది జాతీయ పురస్కారం



నవతెలంగాణ జోగిపేట

అందోల్ శ్రీ తిరుమల ఫౌండేషన్‌కు ఉగాది మహానంది జాతీయ పురస్కారం దక్కింది. హైద్రాబాద్‌లో తెలుగు వెలుగు సాహితి స్వచ్ఛంద సేవ సమితి ఆధ్వర్యం లో వివిధ రంగంలో విశేష కృషి నిర్వహించిన వారిని గుర్తించి ఉగాది మహానంది జాతీయ పురస్కారాలను అందిస్తున్నారు. ఇందులో భాగంగా సామాజిక రంగం లో విశేష కృషి చేసిన శ్రీ తిరుమల ఫౌండేషన్ అందోలు వారికి మహా నంది జాతీయ పురస్కారం శ్రీ తిరుమల ఫౌండేషన్ అధ్యక్షులు రొయ్యల శేఖర్ అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్లో జరిగిన అవార్డు అందుకున్నారు. కార్యక్రమం లో శ్రీ తిరుమల ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు చిదిరే శ్యామ్ నాథ్ శర్మ, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తోట్ల రామకృష్ణ, శ్రీ తిరుమల ఫౌండేషన్ వ్యవస్థాపకులు రొయ్యల సత్యం, సభ్యులు సందీప్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ 2



సంగారెడ్డి

సోమవారం 3 ఏప్రిల్ 2023

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



నవ తెలంగాణ-అమీన్ పూర్

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం అమీన్ పూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమీన్ పూర్ మున్సిపల్ తో పాటు మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్దిదారులకు 20 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈర్ల దేవానందం, జెడ్పీటీసి గంగుల సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, తహసిల్దార్ దశరథ్, స్థానిక ప్రజాప్రతినిధులు,పలువురు నాయకులు లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

10న పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర



నవ తెలంగాణ -సదాశివపేట

ఈ నెల 10న పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర నిర్వహించనున్నట్లు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ తెలిపారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతులను పురస్కరించుకొని జిల్లాలో బైక్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని యువతీ యువకులను చైతన్యం చేస్తామన్నారు. ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని సూత్రాలను తొలగిస్తోందన్నారు. దళిత, గిరిజనులకు రిజర్వేషన్ లేకుండా చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తేవాలని చూస్తోందని విమర్శించారు. ఈ నెల 10న సదాశివపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు టీ.మల్లేశం, ఎన్.మహేష్ నాయకులు ప్రభు విష్ణు,దావీదు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు టీపీసీసీ నాయకుడి హాజరు



నవతెలంగాణ జహీరాబాద్

రంజాన్ ఈ మాసం ఎన్నో రకాల సమస్యల పరిష్కారానికి మార్గదర్శి అని టిపిసిసి నాయకులు వై.నరోత్తం అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని మూసానగర్ కాలనీలో ఎంపీజే అధక్షులు మహ్మద్ అయ్యూబ్ తన నివాసంలో ముస్లింలకు రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరోత్తంతో పాటు వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ మసూద్ హుస్సేన్, జమాతే ఇస్లాం అధ్యక్షులు నాజిమ్ గోరి, మహ్మద్ యూసుఫ్, మహ్మద్ మోహిజోద్దీన్, ఎజాజ్ పాషా, మహ్మద్ ఫారూఖ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం



నవ తెలంగాణ-హత్నూర

మండలంలోని దౌల్తాబాద్, పన్యాల, కొన్యాల, హత్నూర, ముచ్చర్ల, రెడ్డి పాలెం తదితర గ్రామాలలో క్రైస్తవులు ఉదయాన్నే లేచి చిన్న పెద్ద తేడా లేకుండా సంగీత వాయిద్యాలతో ఊరేగించారు. ఈ సందర్భంగా రెవరెండ్ జైపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో పాజిటివ్ కమిటీ మెంబర్లు పాముల భాస్కర్, సాకలి సుభాష్, సంఘ పెద్దలు యేసు రత్నం, గుడి భాస్కర్, గూడెం లక్ష్మయ్య, శంకరయ్య, యాదగిరి పాల్గొన్నారు.

రెయిన్బో బ్లూమ్స్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-అమీన్‌పూర్

మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఉప సర్పంచ్ ఎండీ ఫహీం అన్నారు. ఆదివారం రెయిన్బో గ్రూప్స్ బ్లూమ్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల సమస్యలను పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కాలనీవాసులు కాలనీలో ఉన్న కమ్యూనిటీ భవన స్థలంలో కొంతమంది కబ్జా కోసం ప్రయత్నిస్తున్నారని, ఆ స్థలాన్ని పరిరక్షించాలని ఉప సర్పంచ్‌ను కోరారు. కాలనీవాసులు ఉప సర్పంచ్ ఎండి ఫహీంకు పుష్ప గుచ్ఛాన్ని అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. నూతన అసోసియేషన్ సభ్యులు,సతీష్, దేవేందర్, అనిల్ కుమార్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ ఐడీఏ బొల్లారం

చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా బొల్లారం పారిశ్రామిక వాడలోని హూతమాకి పి.పి.ఎల్ పరిశ్రమ కార్మిక నాయకులు ఆదివారం కాచిగూడ నుంచి సంపర్క్‌రైలులో బయలుదేరి వెళ్లారు. పరిశ్రమ సీఐటీయూ జనరల్ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, సురేష్, జి శ్రీనివాస్, మల్లయ్య స్వామి, సత్తయ్య తిరుమలయ్య పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

భూమి క్రమబద్ధీకరణకు 30 వరకు గడువు పొడిగింపు

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదివారం తెలిపారు. జీఓ 58, 59ల ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ, అసైన్డ్ భూములను ఆక్రమించుకుని ఇండ్లు కట్టుకున్న పేదలు తమ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీ కరణకు కటాఫ్ తేదీని 2014 జూన్ 02 నుండి 2020 జూన్ 02 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆక్రమిత స్థలాల క్రమబద్ధికరణకు నూతనంగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఈ నెల 30 వరకు అవకాశం కల్పించిందని తెలిపారు. లబ్ధిదారులు 2020 జూన్ 2 వ తేదీ లోపు సంబంధిత స్థలం వారి ఆధీనంలో ఉన్నట్లు ఆధారాలు చూపాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో అర్హులైన వారు ఈ నెల 30 లోపు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

జగ్జీవన్‌రామ్ జయంతోత్సవాన్ని జయప్రదం చేయాలి

ఈ నెల 5న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కోరారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్అండ్‌బీ ఆఫీస్ పక్కన గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉదయం 9 గంటలకు పూలమాలలు వేసిన అనంతరం నటరాజ్ థియేటర్ పక్కన కల్వకుంట రోడ్డులో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటింటికీ రక్షిత మంచినీటి సరఫరా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవ తెలంగాణ - అమీన్ పూర్



ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రారంభించారని, అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పదో వార్డు సాయి కాలనీలో గల సాయధామం అపార్ట్మెంట్‌లో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మూడు భారీ రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని, త్వరలోనే పూర్తి చేసి ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు,సాయ దామం అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

14 వరకు అంబేద్కర్-పూలే సందేశ్ బైక్ యాత్ర

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్

నవ తెలంగాణ-మెదక్‌డెస్క్



ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా నిర్వహించాలని, ఈ నెల 14వ తేదీ వరకు అంబేద్కర్ పూలే సందేశ్ బైక్ యాత్రలు, ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు అంబేద్కర్ పూలే జాతర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. ఆదివారం కేవీపీఎస్ కార్యకర్తల సమావేశం నారాయణఖేడ్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ నారాయణఖేడ్, సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, పఠాన్‌చెరువు ప్రాంతాలలో అంబేద్కర్ పూలే సందేశ్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 5న బాబు జగ్జీవన్‌రామ్, ఈ నెల 11 మహాత్మా జ్యోతిబాపూలే, ఈ నెల 14న అంబేద్కర్ జయంతులను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, పొట్టి ప్రవీణ్ కుమార్, శంకర్, సంజయ్ రామ్, సంజీవ్ కుమార్, ప్రశాంత్, అరుణ్ పాల్గొన్నారు.

మల్లేష్‌ను హత్య చేసిన నిందుతులందరినీ అరెస్ట్ చేయాలి

నవతెలంగాణ-గుమ్మడిదల





బోరు బావుల వద్ద విద్యుత్ తీగలను దొంగలించాడని, దళితుడనే కారణంతో మల్లేశ్‌ను క్రూరంగా కొట్టి హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని జైభారత్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, సుధాకర్ డిమాండ్ చేశారు. గుమ్మడిదల గ్రామంలో హత్యకి గురైన మల్లేష్ కుటుంబాన్ని ఆదివారం ఉదయం పరామర్శించారు. హత్యకు సంబంధించిన విషయాలను జైభారత్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోల సత్యనారాయణ, బోయ సుధాకర్, జైభారత్ ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాశపాగ ఇమ్మయ్య, గల్లా గణేష్ అడిగి తెలుసుకున్నారు. మల్లేష్ ఒకవేళ దొంగతనం చేసినా శిక్షించడానికి చట్టాలు, కోర్టులు ఉన్నప్పటికీ కుల అహంకారంతో అతన్ని చెట్టుకు కట్టేసి దారుణంగా కొట్టి, కరెంట్ షాక్ పెట్టి చంపారని తెలిపారు. మల్లేష్‌ను హత్య చేసిన దుండగులపై హత్య కేసు నమోదు చేయాలన్నారు. నిందుతులందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మల్లేష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద అందాల్సిన సహాయం, పరిహారం అందేట్టు చర్యలు చేపట్టాలని కోరారు. బాధిత కుటుంబ సభ్యులు ఆంజనేయులు, మీనా, స్థానిక బీఎస్పీ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.







సమాజ సేవలో ఆచార్య కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-ఝరాసంగం

ఆచార్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2, ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 మేదపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆదివారం మేదపల్లి గ్రామాన్ని సందర్శించి వీధి వీధిన తిరుగుతూ మురికి కాలువలపై బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగిందని గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ పేర్కొన్నారు. మురికి కాలువలతో వచ్చే రోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని వీధులలో రోడ్డు మరమ్మతులు నిర్వహించారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తీసివేస్తూ శ్రమదానం నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కూడలిలో సమావేశం నిర్వహించి విద్య ఉపాధి అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కాంచన రాథోడ్, ప్రోగ్రాం కళాశాల డైరెక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్స్ వెంకటరామిరెడ్డి, శ్వేత, అధ్యాపకులు నికిత, రాంచందర్ పాల్గొన్నారు.







రైతులపై 'దొంగ'దెబ్బ

నవతెలంగాణ- కొండాపూర్

మండలంలో ఇటీవల రైతులను కొందరు దొంగ దెబ్బతీస్తున్నారని మండల పరిధిలోని గుంతపల్లి గ్రామంలో మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, రామాగౌడ్ తదితరుల ఏడు మంది రైతులు పేర్కొన్నారు. పంట పొలాలకు ఉపయోగించే విద్యుత్ మోటార్ల వైరును కత్తిరించి దొంగతనం చేస్తూ రైతులకు కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తున్నారని తెలిపారు. వైర్లను కాల్చి అందులోని కాపర్‌ను అమ్ముకొని సొమ్ము చేసుకుం టున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసులు గట్టి నిఘా పెంచి దొంగలను కఠినంగా శిక్షించాలని కోరారు.

ముదిరాజ్ యువజన సంఘం ప్రథమ వార్షికోత్సవం



నవతెలంగాణ -సదాశివపేట

సదాశివపేట పట్టణ పరిధిలో గల శ్రీకృష్ణానగర్‌కాలనీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ యువజన సంఘం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులిమామిడి రాజు, పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, ముదిరాజ్ సంఘ పట్టణ అధ్యక్షుడు గారెల తుల్జారాం, రాయపాడు రమేష్ హాజరయ్యారు. ముదిరాజ్ సంఘ యువజన అధ్యక్షునిగా నాగేష్, ముఖ్య కార్యదర్శిగా రాము, సంఘం సభ్యులను ఎన్నుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపీపీ

నవతెలంగాణ హవెలిఘనపూర్: గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. శనివారం హవేలీఘనపూర్‌లో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండల సర్వసభ సమావేశానికి అధికారులు విధిగా హాజరుకావాలన్నారు. సమస్యలపై ప్రజాప్రతినిధులకు అధికారులు వివరణ ఇవ్వక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు హాజరు కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సర్దన సర్పంచ్ సుభాష్ మత్స్యశాఖ అధికారిపై గ్రామంలో జరుగుతున్న చేపల చెరువులకు సంబంధించిన పత్రాలు మంజీరా నది పరీవాహక ప్రాంతమైన సర్దన చేపలు పట్టుకొని జీవనం సాగిస్తున్న వాళ్లకు లైసెన్సులు జారీ చేయడం విషయంలో గ్రామానికి చెందిన లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి లైసెన్సుల కోసం చెల్లించాల్సిన రుసుం కంటే ఎక్కువ తీసుకున్నారని ఆరోపించారు. మద్దులవాయి ఎంపీటీసీ జ్యోతి ప్రవీణ్ మాట్లాడుతూ తొగిట కమాన్ వద్ద గ్రామానికి సంబంధించిన గ్రామ సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని సభా దృష్టికి తీసుకెళ్లారు.సుల్తాన్పూర్ గ్రామ సర్పంచ్ రేణుక రమేష్ మాట్లాడుతూ దాదాపు 9 నెలల నుండి పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ బిల్లులు ఎనిమిది లక్షల రూపాయలు, గ్రామపంచాయతీ ఫండ్ రూ.2 లక్షలు మండల ఫండ్ కలుపుకొని పెండింగ్ బిల్లులు చెల్లించాలని సభ దృష్టికి తెచ్చారు. అనంతరం ఎంపీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ సర్వసభ సమావేశంలో తీసుకున్న అంశాలను శాఖలవారీగా వచ్చిన అంశాలను పనుల తీర్మానాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్, మంత్రి, ఎమ్మెల్యేలకు తీర్మాన ప్రతులను ఇచ్చి మండలంలో ఉన్న పెండింగ్ పనులను సమస్యలను సాధ్యమైనంత పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఎంపీడీవో శ్రీరామ్, తాసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీ ఈవో ప్రవీణ్ కుమార్, సర్పంచులు రాజేందర్ రెడ్డి, సుభాష్, ఎంపీటీసీలు రేణుక రమేష్, జ్యోతి దుర్గారావు, జ్యోతి సిద్ధారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ పిల్లల పుస్తక దినోత్సవం



నవ తెలగాణ జహీరాబాద్

పిల్లలు పుస్తక పఠనం ద్వారా అనేక విషయాలు నేర్చుకోగలుగుతారని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డా.కె.శివబాబు అన్నారు. ఆదివారం ప్రపంచ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పుస్తక పఠన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శివబాబు మాట్లాడుతూ పుస్తకపఠనం వలన దేశాలు, సంస్కృతి, చరిత్ర, ప్రకృతి, మంచి, చెడు వంటి ఎన్నో విషయాలు పిల్లలు తెలుసుకోగలుగుతారని అన్నారు. పిల్లల్లో పుస్తక పఠన అభిరుచిని పెంపొందించేందుకు శ్రామిక్ విజ్ఞాన్ కేంద్రం మొబైల్ లైబ్రరి నిర్వహణ, కథలపోటీలు, పిల్లల కథల పుస్తకప్రచురణ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో 60 మంది పిల్లలు పాల్గొని తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ భాషల్లో ఉంచిన అనేక పుస్తకాలు ఉత్సాహంగా చదివి సారాంశాన్ని పరస్పరం వివరించుకున్నారు. కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ బి.రాంచందర్, ట్రెజరర్ ఎస్.మహిపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, లెర్నింగ్ సెంటర్ టీచర్లు రాజేష్, ప్రజ్ఞ, మేఘన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోదండ రాముని ఉత్సవాలు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో కోదండ రాముని ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజు ఆదివారం రామాలయంలో ఉదయం ఐదు గంటల నుంచి భక్తుల సందడి ప్రారంభమైంది. గరుడ సేవ ఉత్సవాన్ని పురస్కరించుకుని దేవతామూర్తులను పల్లకీలో ఊరేగిస్తూ రామాలయం నుండి శోభాయాత్రను కొనసాగించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుకు ఘనంగా స్వాగతం పలుకుతూ భక్తులు, మహిళలు, పెద్దలు, పిల్లలు,మహిళలు మంగళారతులతో ఎదుర్కొని పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. గరుడ సేవ ఊరేగింపు ప్రారంభం సందర్భంగా సామూహికంగా ప్రతి ఒక్కరు రాముడి భజనలు కీర్తనలతో భక్తి తన్మయత్వంతో నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ పల్లకీ సేవను అక్కమ్మ చెరువు వద్దకు తీసుకెళ్లి స్నానాధి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు భజనలు కీర్తనలు ఆటపాటలు పల్లకి సేవలు తదితరాలన్నీ కూడా విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో జిన్నారం కోదండ రామాలయం కమిటీ చైర్మన్ రెడ్డి గారి బొజిరెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నేత, స్థానిక ఎంపిటిసి వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ నీలం సంజీవ,గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు పాల్గొన్నారు.

మడివాలప్ప విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-ఝరాసంగం

మడివాలప్ప విగ్రహం ఏర్పాటుకు గ్రామస్తుల కృషి అభినందనీయమని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బక్కన్న అన్నారు. మండలంలోని ఎల్గోయి గ్రామంలో విగ్రహ ఏర్పాటుకు కొనసాగుతున్న పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. గ్రామంలో విగ్రహ ప్రతిష్టపనకు దాదాపు కట్టడాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రతిష్టాపన సంబంధించి దాతలు ముందుకు రావాలని కోరారు. రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బక్కన్న గ్రామస్తులు దండు గుండప్పా, బస్వ రాజ్, బాబుమీయ, రామయ్య, శంకర్, శివకుమార్, సంగన్న పాల్గొన్నారు.

ఈస్టర్ జాతర పోస్టర్ విడుదల



నవ తెలంగాణ-న్యాల్‌కల్

ఈ నెల 14వ తేదీ నుంచి హద్నూర్ గ్రామ శివారులో 23వ మెథడిస్ట్ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరను క్రైస్తవ సంఘస్తులు, సంఘ పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని హద్నూర్ సర్క్యూట్ పాస్టర్ రాజా రావ్, జిల్లా అధికారి జాన్ వెస్లీ పత్రికలో తెలిపారు. ఆదివారం హద్నూర్ మెథడిస్ట్ క్రైస్తవ ఉజ్జీవ కూటముల ఈస్టర్ గుట్ట జాతరకు సంబంధించి పాస్టర్ జిల్లా అధికారుల జాతర నిర్వాహకుల వారు పోస్టర్‌తో ఈ నెల 14 ,15 , 16 తేదీల్లో ఈస్టర్ గుట్ట జాతర ఉందని తెలిపారు పోస్టర్ విడుదల చేసిన వారిలో జాతర నిర్వాహకులు కె.నర్సింలు, స్వామి దాస్, లెమన్ దేవప్ప, జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్‌లో చేరిక



నవ తెలంగాణ-మెదక్‌డెస్క్

జుజల్‌పూర్ హెచ్ఆర్ ప్యాలేస్‌లో ఆదివారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తుండగా కంగ్టి మండలం జీర్గి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరినవారిలో ఉపసర్పంచ్ లచ్చిరాం, భీంరావు, నాందేవ్, బాలు, దేవిదాస్, గోపినాథ్, బాబు, ప్రకాష్, అనిల్ ఉన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి, నాగాల్గిద్ద మండల జెడ్పీటీసీ రాథోడ్ రాజు నాయక్,స్థానిక ఎంపీటీసీ కిషన్ జాదవ్,గ్రామ సర్పంచ్ బిక్కు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కిషన్, నాగాల్గిద్ద మండల ఎస్ టి సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,నాగల్గిద్ద మండల యువత అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శశిధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- అమీన్ పూర్



అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని 13వ వార్డు పరిధిలోని వివిధ కాలనీల వాసులు ఆయన నివాసానికి తరలి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఆయనతో కలిసి కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



ఘనంగా డాక్టర్ శ్రీహరి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ శ్రీహరి జన్మదిన వేడుకలు ఆదివారం గోకుల్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శ్రీహరి జన్మదిన వేడుకల కోసం భారీ ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే పోటీలో నేనున్నానని సాంకేతాలు పంపడానికే ఏర్పాటు చేసినట్లుగా కనిపిస్తుందని పలువురు అనుకున్నారు. భారీ ఎత్తున నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, డాక్టర్లు, నాయకులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జయంతి వేడుకలకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, టీఎన్జీవోస్ అధ్యక్షులు రాజేందర్, డీసీసీబీ వైస్ ప్రెసిడెంట్ పట్నం మాణిక్యం, బీరయ్య యాదవ్, ఆత్మకూరు నాగేష్, మనోహర్ గౌడ్, ఐ సి మోహన్, నాగరాజు గౌడ్, విజయేందర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎం అనురాధకు జాతీయ మహానంది పురస్కారం



నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట మండలంలోని చందాయిపేట ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఏఎన్ఎం అనురాధ జాతీయ మహానంది పురస్కారాన్ని ఆదివారం హైదరాబాద్‌లో అందుకున్నారు. ఏఎన్ఎం అనురాధ మెడికల్ హెల్త్ సేవ రంగంలో వైద్య సేవలు అందిస్తున్నందుకు సేవలను గుర్తించి, ఈ పురస్కారాన్ని ఆమెకు అందజేశారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక అనే స్వచ్ఛంద సంస్థ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, రాష్ట్రంలోని నిష్ణాతులైన వారికి జాతీయస్థాయిలో మహానంది అవార్డులు ప్రకటించింది. ఇందులో భాగంగా చేగుంట మండలం చందాయి పేట ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఏఎన్ఎం అనురాధకు హైదరాబాదులో తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సంస్థ వారు 2023 మహానంది జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈ పురస్కారం తమకు లభించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైద్య వృత్తిలో మరింత సేవలు అందిస్తానని, ఈ పురస్కారం అందజేసిన స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఢిల్లీకి తరలిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



నవతెలంగాణ-మెదక్ టౌన్

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెదక్ నుంచి ఆదివారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ప్రజా సంఘాల జిల్లా కమిటీ కార్మిక కర్షక సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని కార్మిక చట్టాల రద్దుకై కూలి పెంపునకై వ్యవసాయ చట్టాల రద్దుకై ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చలో ఢిల్లీ బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు అమ్మకానికి పెట్టిందన్నారు. కార్మికుల శ్రమ దోపిడీకి అనుకూలంగా నలభై నాలుగు చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లను కుదించి కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతుందన్నారు. ఉపాధి హామీ చట్టంలో బడ్జెట్ తగ్గిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నం చేస్తున్న విద్యుత్తు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టి రాష్ట్రాల హక్కులను ఉల్లంఘిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై ఆర్థిక భారాన్ని మోపి ఎరువు బస్తాల సబ్సిడీ తగ్గిస్తూ రైతుల శ్రమ దోపిడిని దోచుకుంటున్నారన్నారు. రైతు చట్టాలను రద్దు చేస్తామని చెప్పి ఇప్పటివరకు రద్దు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. దేశంలో కరోనా విపత్తులో కార్పొరేట్ శక్తులకు ఆదాయాన్ని కట్ట బెట్టి ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు కల్పించకుండా సర్దుకోమని చెప్పడం దారుణమన్నారు. అందుకే దేశం నుంచి బీజేపీని తరిమేద్దామని చలో ఢిల్లీకి తరలి వెళు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, గీత, సరోజ, నాగమణి, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన యువకుడి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట మండలం పోలంపల్లి గ్రామ పరిధిలో కొండీ ఆంజనేయులు అనే వ్యక్తి మార్చి 31వ తేదీన ఉదయం పొలం పనులకు వెళ్లి వస్తానని కనబడకుండా వెళ్లిపోయాడు. కనపడకుండా పోయిన ఘటనపై పోలీసులకు కుటుంబ సభ్యులు శనివారం ఉదయం ఫిర్యాదు చేశారు. శనివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో పొలంపల్లి పెద్ద చెరువు సమీపంలో చిన్న నీటి కుంటలో ఆంజనేయులు మృతదేహం లభ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి పొలం పల్లి గ్రామానికి చెందిన కొండి ఆంజనేయులు (38) అదే గ్రామానికి చెందిన ఎరుకలి శ్రీనివాస్ అనే వ్యక్తితో వ్యవసాయ పనుల నిమిత్తం బయటకు వెళ్తున్నామని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లిపోయాడు. వీరిద్దరూ చేగుంట వాస్తవ్యులు అయిన సోమ వెంకటేశం వ్యవసాయ క్షేత్రంలో పనికి వెళ్లినట్లు, పని అయిపోగానే అక్కడే కూర్చొని మద్యం తాగినట్లు, ఆంజనేయులు మృతిపై అనుమానాలు ఉన్నాయని బంధువులు ఆరోపించారు. మృతుడి భార్య భవాని ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రకాష్ గౌడ్ కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మైనంపల్లి రోహిత్‌ను వద్దకు మెదక్ యువత



నవతెలంగాణ-మెదక్ టౌన్ : జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణం నుంచి మైనంపల్లి రోహిత్‌ను కలవడానికి భారీ ఎత్తున యువత ఆదివారం తరలి వెళ్లారు. దాదాపు 200 కార్లలో యువత తరలివెళ్లారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కలవడానికి తరలి వెళ్లారు. మెదక్ పట్టణం నుంచి ర్యాలీగా కొంపల్లిలోని ఆయన నివాసం వరకు వెళ్లారు. ఆయనను గజమాలతో సత్కరించారు.

అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి



నవతెలంగాణ-టేక్మాల్

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని ఎంపీపీ చింత స్వప్న రవి అన్నారు . ఆదివారం టేక్మాల్ ఎంపీటీసీ, వాణి రమేష్ తనకు కేటాయించిన జనరల్ ఫండ్స్ రూ.3 లక్షలు హనుమాన్ మందిరం నుంచి శహదాల్లా దర్గా వరకు సీసీ డ్రెయిన్ పనిని టేక్మాల్ సర్పంచ్ నాయికోటి సుప్రజా భాస్కర్, ఎంపీపీ.చింత.స్వప్నరవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మరి సిద్ధయ్య కోఆప్షన్ మెంబర్ మాజర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్. మాజీ కోఆప్షన్ మెంబర్ సలీమ్, మాజీ సర్పంచ్. పాపయ్య గ్రామ పంచాయతీ మెంబర్స్ బాలకృష్ణ, భక్తుల. కిషోర్, భూమగౌడ్, వసీం, నాయకులు సుధాకర్, కేశిరెడ్డి, రవీందర్ , మెరుగు. రాములు, ఆశీలి. విద్యాసాగర్, సల్ల.అనిల్, అంబేస్, చాకలి. ప్రవీణ్, దండు.కాంతం, తదితరులు పాల్గొన్నారు..

టీఎస్‌పీఎస్‌సీ బోర్డు సభ్యులపై చర్యలు తీసుకోవాలి

టీపీసీసీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు



నవతెలంగాణ-మెదక్ టౌన్

గ్రూప్ వన్ పేపర్ లీకేజీతో రెండు లక్షల మంది నిరుద్యోగులకు అన్యాయం చేసిన టీఎస్‌పీఎస్ సి బోర్డు సభ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ సభ్యులు మామిళ్ళ ఆంజనేయులు అన్నారు. రెండు లక్షల మంది నిరుద్యోగులకు అన్యాయం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వంపై నిరుద్యోగ నాయకులుగా రాజకీయాల్లోకి వచ్చిన బాల్క సుమన్ లాంటి నాయకుడు నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. టీఆర్ఎస్ విద్యార్థి నాయకులు నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్నారు. 9 సంవత్సరాలలో ఉద్యోగాలు భర్తీ చేయని ప్రభుత్వం కేవలం ఎన్నికల కోసం నోటిఫికేషన్, ఉద్యోగాల డ్రామా చేస్తుందన్నారు. టీఎస్‌పీఎస్‌సీ బోర్డు సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్ రాజలింగం, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు సారా శామ్ సుందర్, హవెల్లిఘన్‌పూర్ అధ్యక్షులు లక్కర్ శ్రీనివాస్, ఇస్మాయిల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులను మోసం చేస్తున్న బోర్ల దందా



నవతెలంగాణ-మెదక్ డెస్క్

గిరిజన వ్యవసాయ రంగంలో ముందించడానికి ప్రభుత్వం గ్రివికాస్ ద్వారా ప్రభుత్వం గిరిజన రైతులకు ఉచితంగా 390 ఫీట్లలో బోర్లను వేయిస్తుంది. ఆదివారం కౌడిపల్లి మండల పరిధిలోని సలాబత్ పూర్ తండాలో గిరిజన రైతులు జేమ్లా, కిషన్, గేమ్లు, ధనరాజ్, దిప్లా వద్ద బోర్ వేయడానికి ఎనిమిది నుంచి పదివేల వరకు లంచం తీసుకుంటూ ఉచితంగా వచ్చిన బోరును వేయడానికి బోర్ వెల్స్ యజమానులు డబ్బులు తీసుకుంటున్నారు. తమ పేరు మీద వచ్చిన బోర్‌ను వేయరేమోననే భయంతో గిరిజన రైతులు బంగారం తాకట్టు పెట్టి బోర్ వెల్స్ యజమానులకు లంచాలను అప్పజెప్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం బుజరంపేట పిర్య తండాలో 12 బోర్లు మంజూరు కాగా పీర్ల పంచాయతీలోని 4 బోర్లు మంజూరయ్యాయి రైతులు డబ్బులు సమర్పిస్తూ బోర్లు వేయించుకుంటున్నారు. ఈ విషయమై ఎంపీడీఓ శ్రీనివాస్‌ను వివరణ కోరగా, ఈ విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తెలంగాణ అప్పుడెట్లుంది ఇప్పుడు ఎట్లుంది

నవతెలంగాణ-చిన్న శంకరంపేట

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ఎట్లుండె ఇప్పుడెట్లుందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఆదివారం శ్రీనివాస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొన్నారు. మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పరిశీలకులుగా ఎమ్మెల్సీ యగ్గే మల్లేశంకుర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలించింది ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పొత్తు పెట్టుకున్న పార్టీలు ప్రభుత్వాన్ని 60 సంవత్సరాలు పరిపాలించలేదా, అప్పుడు చేయలేని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తారని ఎద్దేవ చేశారు. ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వ హయంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటిసారి గ్రామాలలో తిరిగినప్పుడు ప్రజలకు మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ఏ గ్రామానికి వెళ్లిన రోడ్డుపైన బిందెలు పెట్టి మహిళలు అడ్డుపడేవారన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ తెలంగాణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు చూపుతో కరెంటు కష్టాలు తీర్చారన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలు బిగించి మంచినీటి సౌకర్యం కల్పించారన్నారు. తనకు రాజకీయ జీవితం కేసీఆర్ ప్రసాదిస్తే, తనను ఆదరించి దీవించి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తు చేశారు. మీ కష్టసుఖాలలో పాలుపంచుకున్నానని, నమ్మకంతో తనను వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో మెదక్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఎమ్మెల్సీ యగ్గే మల్లేశంకుర్మ మాట్లాడుతూ కేసీఆర్ రావడం, తెలంగాణ తేవడం మన అదృష్టమని అన్నారు. చిన్న శంకరంపేట అత్యంత మెజారిటీ ఇచ్చే మండలంగా పేరుందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జెడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు, స్థానిక ఎంపీటీసీ రాధిక కుమార్ గౌడ్. రైతుబంధు మండల కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి. ఆయా గ్రామాల సర్పంచులు, బందెల జ్యోతి, సంధిగళ్ళ నర్సమ్మ, పూలపల్లి యాదగిరి, పిఏసిఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి







నవతెలంగాణ-సంగారెడ్డి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314 వర్ధంతిని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గ్రీవెన్స్ కలెక్టరేట్ హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఆర్డీవో మంచు నగేష్ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సామాజిక అంశాలపైన అవగాహన కలిగి రాజ్యాన్ని స్థాపించిన వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై హారిక, బీసీ సంఘం జాతీయ కార్యదర్శి బీరయ్య యాదవ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజు గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఆశన్న గౌడ్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం, యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి జరిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పాపన్న అని మనిషి మనిషిగా బ్రతకాలని కోరిన వ్యక్తి అని అన్నారు. అనుగారిన వర్గాల జీవితంలో మార్పు కోసం కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. వివిధ కుల సంఘాల నాయకులు హాజరయ్యారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండల వ్యాప్తంగా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు పాపన్న గౌడ్ చిన్న సైన్యం తయారు చేసుకొని మొగలులపై తిరుగుబాటు చేశారని కొనియాడారు. ప్రజలను కాపాడి మంచి పాలన వైపు తీసుకుపోయారన్నారు. అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా పోరాడి బడుగు బలహీన వర్గానికి ఎనలేని సేవలందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో మాసాయిపేట వెల్దుర్తి గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నిజాంపేట

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతి సందర్భంగా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఔరంగాజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన దీశాలి సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. దొరల అరాచకాలను మౌలాలి దౌర్జన్యాలను ఎదిరించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళు లర్పిస్తున్నామన్నారు. గౌడ కులస్తులు లింగం గౌడ్, ఎర్రగౌడ్, లస్మా గౌడ్, వెంకట స్వామి గౌడ్, స్వామి గౌడ్, బాను గౌడ్, అరవింద్ గౌడ్, పోస్ట్ శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా నిర్వహించాలి



నవతెలంగాణ- కొల్చారం

సోదర భావంతో ప్రతి ఒక్కరు పండగలు జరుపుకోవాలని మెదక్ రూరల్ సీఐ విజయ్, కొల్చారం ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్చారం లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రంజాన్, హనుమాన్ జయంతిలను పురస్కరించుకొని హిందూ, ముస్లిం సోదరుల తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదర భావంతో ప్రతి ఒక్కరు కుల మతాలకతీతంగా పండగలు జరుపుకోవాలని కోరారు. అలాగే అనుమతి లేకుండా డీజేలను నిర్వహించరాదని, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గౌడ సంఘం మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, చంటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు రాజా గౌడ్, నాయకులు సంజీవరావు సాకేత్, మొలిసాబ్, అక్రమ్, నాగయ్య, సాజిద్ ఖాన్, నయీమ్ బాబా, ఖదీర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

హనుమాన్ జయంతి, రంజాన్ పండుగలను, ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అల్లాదుర్గం సిఐ జార్జ్ అన్నారు. ఆదివారం రేగోడు పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్, హనుమాన్ జయంతి పండుగలను మండల ప్రజలు ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య, పోలీస్ సిబ్బంది, ఎంపీటీసీ నరసింహులు, మాజీ కో ఆప్షన్ మోయిజోద్దీన్, మండల ప్రజలు పాల్గొన్నారు.

రాజపేటలో ఘనంగా రేణుక దేవి ఐదవ వార్షికోత్సవం





ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి

నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

మండలంలోని రాజిపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన రేణుకా దేవి ఐదవ వార్షిక మహోత్సవం వేడుకలలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అఖండ దీపారాధన, గణపతి పూజ, అభిషేకము, అమ్మవారి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ముఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజిపేట గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డికి గ్రామ సర్పంచ్ సరిత సాయ గౌడ్ ఎంపీటీసీ దుర్గారావు, గౌడ సంఘం ప్రముఖులు, గ్రామ ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ ప్రముఖులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరితా సాయగౌడ్, స్థానిక ఎంపీటీసీ స్వప్న దుర్గారావు, మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ రావు, పాపన్నపేట్ మండల సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, సర్పంచులు దేవగౌడ్, యామిరెడ్డి, శ్రీను నాయక్, లక్ష్మీ సౌందర్య నోద్ కుమార్, నాగరాజు, నార్ల సాయిలు, కిషన్ నాయక్, ఎంపీటీసీల చిట్యాల అర్చన శ్రీనివాస్, సిద్దిరెడ్డి, మాజీ ఎంపీటీసీ భిక్షపతి రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, నాయకులు గుడాల పోశెట్టి, భిక్షపతి, వెంకట్, శేఖర్, మోహన్, మహేందర్, యాదగిరి, శంకర్, కిష్టయ్య, యువనాయకులు సాప ప్రశాంత్, రాజు, వినయ్ కుమార్ రాజిపేట్ గ్రామ గౌడ సంఘం పెద్దలు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నేత నితన్యను అభినందించిన ఎమ్మెల్సీ

- కోచ్‌లు మల్లారి నగేష్, దినకర్లకు ప్రశంసలు



నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

సిద్దిపేట్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కప్‌లో భాగంగా జరిగిన జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన మెదక్ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థిని నేత నితన్యను సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి శేరి సుభాష్ రెడ్డి అభినందించారు. ఆదివారం మండల పరిధిలోని కుచన్ పల్లి గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో ఆయన నితన్యను అభినందించారు. నేత కృష్ణ, కీర్తిల కుమార్తె జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ బ్లాక్ బెల్ట్ లో బంగారు పతకం సాధించడం మెదక్ జిల్లాకు గర్వకారణమని ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి కొనియాడారు. నిత్య కరాటే బ్లాక్ బెల్ట్ సాధించడంలో కృషి చేసి, శిక్షణ అందించిన కరాటే అసోసియేషన్ వ్యవస్థాపకుడు సీనియర్ కోచ్ మల్లారి నగేష్, కోచ్ దినకర్ లను ఎమ్మెల్సీ ప్రశంసించారు. ఇలాంటి జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మరిన్ని పతకాలు సాధించి మెదక్ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోచ్‌లు, విద్యార్థులకు ఎమ్మెల్సీ సూచించారు.

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మండల విద్యాధికారి నీలకంఠం




నవతెలంగాణ- కొల్చారం

పదవ తరగతి పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినట్లు మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. మండలంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రం కొల్చారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, రంగంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలకు వరిగుంతం, అంసాన్ పల్లి, పోతంశెట్టిపల్లి, చిన్న ఘనపూర్, రంగంపేట, పాఠశాలతో పాటు కౌడిపల్లి మండలంలోని భుజరంపేట, చిట్కుల్ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు 582 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందుకుగాను 36 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు, ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. అదేవిధంగా వైద్య శాఖ నుండి ప్రతి పరీక్ష కేంద్రానికి ఏఎన్ఎం కూడా అందుబాటులో ఉంటారని సూచించారు.

మల్కా చెరువును మినీ ట్యాంక్ బండ్ చేయాలి

- మండలంలో అతిపెద్ద మత్తడి
- పర్యాటక కేంద్రానికి అనుకూలం



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకంలో భాగంగా రాష్ట్రంలో ఎన్నో చెరువులను "మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజల కోరికలకు అనుగుణంగా ప్రభుత్వము మిషన్ కాకతీయ లో భాగంగా మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని మల్కా చెరువు పనులు చేపట్టారు. మండలంలోనే అతి పెద్ద మత్తడిగా పేరు ఉన్నది. చెరువు కట్ట దాదాపు రెండు కిలోమీటర్ల వరకు ఉంటుంది. 5 తూములు, నిజాం కాలంలో కట్టించిన చెరువు, ప్రతి సంవత్సరం చెరువు నిండినప్పుడల్లా మత్తడి జోరుగా ప్రవహిస్తుంది. చుట్టుముట్టు గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి తిలకిస్తారు. నిజాంపేట గ్రామానికి తలాపున ఆనుకొని ఉన్నది. చిన్నచిన్న గ్రామాలలో అటువంటిది మినీ ట్యాంక్ బండ్‌గా చెరువు కుంటలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం నిజాంపేట మల్కా చెరువును కూడా "మినీ ట్యాంక్ బండ్"గా ఏర్పాటు చేయాలని, నిధులు కేటాయించి మల్కా చెరువు కట్టను సుందరీ కరణ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల కార్యాలయాలకు పనుల కోసం వచ్చిన జనం అలసట తీసుకోవాలంటే "మినీ ట్యాంక్ బండ్" ఎంతో దోహదపడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి నిజాంపేట మల్కా చెరువును "మినీ ట్యాంక్ బండ్"గా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మల్కా చెరువు మత్తడి దాదాపు నెల రోజుల వరకు పారుతుంది. మండలంలోని చుట్టుముట్టు గ్రామాల ప్రజలు పారుతున్న మత్తడిని చూడడానికి తండోపదండాలుగా తరలివస్తారు. మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి వెంటనే స్పందించి మల్కా చెరువును మరో మినీట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అంబేద్కర్ భవనం కోసం రిలే నిరాహార దీక్షలు

జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరు సంజీవ్





నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలను కట్టించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవనాన్ని ప్రభుత్వం నిర్మించకపోవడం చాలా విడ్డూరమని మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం జనవరి 29న ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి ఆమె స్వగృహంలో వినతి పత్రం కూడా అందజేయడం జరిగిందన్నారు. నిజాంపేట మాల కులస్తులకు 577 సర్వే నంబర్ లోని 10 గుంటల స్థలం కూడా ఉన్నదని ఆ స్థలంలో కమిటీ హాలు కట్టించాలని వినతి పత్రాలు ఎన్నోసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకోవడం జరిగిందన్నారు. కొన్ని కుల సంఘాలకు ప్రొసీడింగులు ఇవ్వడం జరిగిందన్నారు. రెడ్డి కులస్తులకు రెడ్డి సంఘం, వైశ్యులకు వైశ్య భవనం కట్టించడం జరిగిందన్నారు. కానీ అంబేద్కర్ భవనం కట్టించలేదన్నారు. బచ్చ రాజు పల్లి దళితులు ఏం పాపం చేశారని వారి సంఘానికి పిల్లర్స్ వరకే కట్టి మధ్యలోనే పనులు ఆపేశారని ప్రశ్నించారు. మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి నిజాంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం మంజూరి చేయని యెడల ఏప్రిల్ 16 నుంచి నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.

ప్రముఖ జ్యోతిష్యుడు డాక్టర్ రాజేశ్వర్ రెడ్డికి జాతీయ మహానంది పురస్కారం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు డాక్టర్ కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డికి అరుదైన పురస్కారం లభించింది. సాహితీ రంగంలో, జ్యోతిష్య రంగంలో ఆయన సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహిత్య సంస్థ వారు హైదరాబా దులోని శ్రీ త్యాగరాయ గానసభ వేదికగా ఆదివారం "మహానంది జాతీయ ఉగాది" పురస్కారాన్ని అందజేశారు.

పదవ తరగతి విద్యార్థులకు ఉచిత ప్రయాణం

నవతెలంగాణ-సిద్దిపేట : 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు రాయితీ బస్సు పాస్ వ్యాలిడిటీతో పాటు, హాల్ టికెట్ కలిగి ఉన్న వారి నివాసం నుంచి పరీక్ష కేంద్రానికి ఉచితంగా ప్రయాణించేందుకు రూటు, దూరంతో సంబంధం లేకుండా అనుమతించడం జరుగుతుందని డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 3 నుంచి 13 వరకు ఉన్న దృష్ట్యా , అన్ని రూట్లలో పరీక్ష సమయానికే పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9491510310 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.



మానసిక, శారీరక ఎదుగుదలకు కరాటే దోహదం



నవతెలంగాణ-సిద్దిపేట : మానసిక, శారీరక ఎదుగుదలకు కరాటే దోహదం చేస్తుందని డీసీపీ మహేందర్ అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్, సిద్దిపేట కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీవాణి హైస్కూల్ లో కరాటే పోటీ విజేతలకు, అభినందన సభ రామిని భాగ్యరాజ్ కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన ఇమ్యూనిటీ పవర్, బాడీ ఫ్లెక్సిబుల్, వేట్లాస్‌తో పాటు శారీరకగాను, మానసికగాను ఎంతోగానో దోహదపడుతుందన్నారు. కరాటే విద్యర్థులు చేసిన కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులు జిల్లా చీఫ్ రాచకొండ ఆంజనేయులు, డి సి పి లు గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ మాస్టర్స్ తేజస్విన్, ప్రవీణ్, కీర్తన, అనన్య, శ్రీవాణి హై స్కూల్ కరెస్పాండంట్ శ్రీకాంత్, ప్రిన్సిపల్ సురేష్ , టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-మెదక్ డెస్క్

జిల్లాలో జీఓ నెం.58, 59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ భూమిలో నిర్మించుకున్న ఇల్లు, ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు ఏప్రిల్ ఒకటి నుంచి ఏప్రిల్ 30 వరకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇల్లు, ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తారీఖున ఉత్తర్వుల సంఖ్య 29ను జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్దికరణకు దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పించిందన్నారు. మీసేవ ద్వారా ఏప్రిల్ 30 లోపు ఎలక్ట్రిసిటీ బిల్లు రిసిప్ట్, ఇంటి పన్ను రసీదు తదితర రుజువులతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

రెడ్ల ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట పట్టణంలో ఈ నెల 8న బైరి అంజయ్య గార్డెన్‌లో నిర్వహించే రెడ్ల ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని రెడ్డి సంఘం మర్కుక్ మండలాధ్యక్షులు రాజన్నగారి సుధాకర్ రెడ్డి కోరారు. రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో సిద్దిపేట రెడ్ల ఆత్మీయ సమ్మేళనంకు ప్రతి ఇంటి నుంచి ఒకరు వచ్చి రెడ్ల ఆత్మగౌరవాన్ని చాటాలన్నారు. ప్రభుత్వం 2018 ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు.

నేటి సమాజ అనుబంధాలకు నిదర్శనం బలగం



నవతెలంగాణ-తొగుట

మానవ సంబంధాలు తెగిపోతున్న విధంగా నేటి సమాజంలో మనుషులు ప్రవర్తిస్తుంటే కుటుంబ సంబంధాల గురించి తెలియజెప్పే గొప్ప సినిమా బలగం అని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి వెంకట్రావుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు సహకారంతో ప్రజలకు "బలగం" చిత్ర ప్రదర్శన చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ విలువలు మరిచి స్వార్థం, ద్వేషాలతో చిన్న చిన్న గొడవలతో దూర మవుతున్న బంధాలకు 'బలగం' సినిమాతో కను విప్పు కలిగిస్తోందన్నారు. గ్రామంలో విలువలు మరచి దూరమవుతున్న కుటుంబాలు ఈ సినిమా చూసి వారి ఆలోచన విధానం మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో చివరి 15 నిమిషాలు కన్నీటి పర్వతమయ్యారు. చిన్న చిన్న గొడవలతో ఆత్మీయ బంధాలు ఏళ్ల పాటు దూరం అవుతున్న విషయాన్ని కళ్ళకు కట్టినట్లు గ్రామ ప్రజలకు చూపించారు. అందరూ కలిసి మెలిసి ఉంటేనే పెద్దల ఆత్మలకు శాంతి చేకూరుతాయని వివరించారు..

బండి నర్సంపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని బండ నర్సంపల్లి గ్రామంలో కొత్త మీరాబాయి హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాట్లాడుతూ గ్రామస్తులకు ఎటువంటి వ్యాధులు ఉన్న వాటిని పరీక్ష చేసి సంబంధిత వైద్యం చేస్తామని వారు తెలిపారు. గ్రామంలో కొంతమందికి ఉచిత మందులు కూడా పంపిణీ చేసినట్లు ములుగు మండల మహిళా అధ్యక్షురాలు అక్షిత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొత్త ప్రేమ కిషోర్, కొత్త రచన, డాక్టర్ మౌనిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం రాజ్యాంగాన్ని దుర్వినియోగపరచడమే



కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి

నవతెలంగాణ-మర్కుక్

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం రాజ్యాంగాన్ని దుర్వినియోగ పరచడమేనని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి అన్నారు. ఆదివారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ అత్యంత అప్రజాస్వామిక పద్దతిలో రాహుల్‌పై వేటు వేశారన్నారు. ప్రధాని మోదీ దురహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్టాకు నిదర్శనమన్నారు. మోదీ పాలన ఎమర్జెన్సీని మించిపోతుందని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బీజేపీ ప్రభుత్వ దుశ్చర్యను ప్రజాస్వామ్యవాదులందరూ ముక్త కంఠంతో ఖండించాలన్నారు. బీజేపీ దుర్మార్గ విధానాలను ప్రతిఘటించాలని కోరారు.

కన్నుల పండువగా సీతారాముల రథోత్సవం



నవతెలంగాణ-మెదక్ డెస్క్

కుకునూర్ పల్లి మండల కేంద్రంలో శ్రీ రామ నవమి పర్వదిన ఉత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన గరుడ సేవా రథోత్సవం కన్నుల పండువగా సాగింది. ఉదయం 6 గంటలకు గోదాసమేత రామాలయం నుంచి రామలక్ష్మణుల సీతా మాతల విగ్రహలను గరుత్మంతుని వాహనం పై రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. మహిళలు మంగళహారుతులతో దేవతా మూర్తులకు స్వాగతం పలుకుతు మెక్కులు తీర్చుకున్నారు. రథోత్సవంలో మాజీ సర్పంచ్ బోడపట్ల అయిలం యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుల సద్గుణ రవీందర్, రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ , భారత జాగృతి గ్రేటర్ హైదరాబాదు అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ ఆర్యవైశ్య సిద్దిపేట జిల్లా సంఘం అధ్యక్షులు కాచం నవీన్, కుకునూర్ పల్లి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు తదితరులు రథోత్సవంలో పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు నరేంద్ర మోదీ విశేష కృషి

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఉషాబాజ్పాయ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వంలో మహిళ సాధికారత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఉషాబాజ్పాయ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని వైశ్య భవన్‌లో తెలంగాణ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బూత్ సశక్తికరణ్ అభియాన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ లో 11 మంది మహిళలకు అవకాశం కల్పించారని, మహిళలే ఈ ప్రపంచానికి సారథులని నరేంద్ర మోదీ నిరూపించారని పేర్కొన్నారు. బూత్ సశక్తికరణ్ అభియాన్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అరుణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, కౌన్సిలర్ కోమటి స్వర్ణలత-సత్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి స్వరూప, జిల్లా, పదాధికారులు, మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండలం పరిధిలోని అంతయగూడ గ్రామానికి చెందిన యువకుడు ఆంజనేయులు (30) మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న ముదిరాజ్ సంఘం మండల యూత్ అధ్యక్షుడు హేమ సురేష్ ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంజనేయులు ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మామిండ్ల శ్రీను, ఉపాధ్యక్షులు పర్శరాములు, కనకయ్య, రాజు, నరసింలు, మహేందర్, కిషన్ , లక్ష్మణ్, బిక్షపతి, ఉప్పలయ్య, చంద్రం ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

సీఎంకు తలనొప్పిగా మారిన గజ్వేల్ నేతల తీరు

మండలాల్లో నేతల చూపు ఎడ ముఖం, పెడ ముఖం

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేతల తీరు చూసి ముఖ్యమంత్రి కేసీఆర్ తల పట్టుకుంటున్నారు. పార్టీ సమ్మేళనాలు, కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో నేతలు, కార్యకర్తలు గ్రూపులుగా విడిపోయి దుమ్మెత్తి పోసుకుంటున్నారు. కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు గజ్వేల్ నియోజకవర్గానికి మంజూరవుతున్నా నేతల మధ్య అసంతృప్తి గొడవలు ఎందుకు వస్తున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆరాధిస్తున్నారు. ఇటీవల జరిగిన గ్యాస్ ధర పెంపు నిరసన కార్యక్రమాలు, నియోజకవర్గస్థాయి ముఖ్య నేతల సమ్మేళనం, తర్వాత జరిగిన మండల స్థాయి నేతల సమ్మేళన మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతోంది. గజ్వేల్ పట్టణంలో మొదటగా నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమ్మేళనంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. మర్కుక్‌కు మండలంలో అదే పరిస్థితి నెలకొంది. కాంట్రాక్టర్ పదవులు కొత్త వారికి ఇస్తున్నారని, పాతవారికి పాతర వేస్తున్నారని మాజీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ముడుపు భూమి రెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవి రవీందర్ సైతం గట్టి కౌంటర్ ఇచ్చారు. శాసనసభకు కొందరు ఆశలు పెట్టుకొని మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నంతకాలం గజ్వేల్‌లో ఆయనే ఎమ్మెల్యేగా ఉంటారని చెప్పడంతో చాలామంది నాయకులు ముఖాలపై రక్తపు ఛాయలు కనిపించాయి. కొందరు నాయకులు కావాలని మండలాల్లో పంచాయితీలు పెట్టిస్తున్నారని మరికొంద నాయకులు విమర్శించారు. సీఎం కేసీఆర్‌కు తప్పుడు సమాచారం ఇస్తున్నారని సీనియర్లు మండిపడుతున్నారు. పార్టీ సమ్మేళనకు ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు ముందే ముష్టి యుద్ధాలు జరుగుతున్నాయి. మనోహరాబాద్, తూప్రాన్, మర్కుక్, గజ్వేల్, జగదేవ్‌పూర్, ములుగు, కొండపాక, వర్గల్, కుక్కునూరు పల్లి మండలాల్లో గ్యాస్ సిలిండర్ ధర పెరిగినప్పుడు స్థానిక నేతలకు సమాచారం ఇవ్వకుండా పలుచోట్ల



ముఖ్య నాయకులు సొంత నిర్ణయం తీసుకొని ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. నిరసన కార్యక్రమాలకు చాలా మండలాల్లో చాలా ముఖ్యమైన నాయకులు దూరంగా ఉన్నారు. తమకు సమాచారం లేకుండానే వచ్చి రోడ్లపై కూర్చుంటే ఎలా అని ప్రశ్నించారు. తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో ఈ సంఘటన చోటు చేసుకున్నాయి. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, నేతల మధ్య వైరుధ్యం తారాస్థాయికు చేరింది. ఎవరి గ్రూపును వారు కార్యక్రమాలకు పిలిపించుకొని నిర్వహిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం ముఖ్యమంత్రి కేసీఆర్ రెండుసార్లు శాసనసభకు ఎన్నికై గజ్వేల్ ని అభివృద్ధి పదంలో నిలబెడుతున్నారు.

సీఎంను కలవాలంటే మంత్రి అనుమతి అవసరం

ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రి హరీశ్‌రావు అనుమతి అవసరం ఉంటుంది. కొందరు సీనియర్లు మంత్రితో మూడు నాలుగు సంవత్సరాల నుండి దూరంగా ఉంటున్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వచ్చిన స్థానిక నేతలతో మాట్లాడడం లేదని, కార్యకర్తలకు నాయకులకు మాట్లాడే స్వేచ్ఛ లేదని మండిపడుతున్నారు. వ్యవసాయ క్షేత్రానికి వెళితే సెక్యూరిటీ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులను తరిమివేస్తున్నారు. కేవలం ములుగు మండలం చెందిన సర్పంచ్ అంజిరెడ్డి, ఒంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జాంగిర్ తప్ప వ్యవసాయ క్షేత్రంకి వెళ్లడానికి ఎవరికి అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారని సీనియర్లు మండిపడుతున్నారు. పార్టీకి అంజిరెడ్డి, జాంగిర్ మాత్రమే అవసరం ఉందా? మిగతా నాయకులు అవసరం లేదా అని ప్రశ్నిస్తున్నారు. కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నానని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తూ నేపథ్యంలో వ్యక్తిగత అభిప్రాయాలు, వ్యక్తిగత అవసరాలు కార్యకర్తలకు నాయకులకు ఉంటాయి. వాటిని పరిష్కరించేవారు ఎవరని నాయకులు ఆవేదన చెందుతున్నారు. మంత్రి హరీశ్‌రావు గజ్వేల్ నియోజకవర్గం నాయకులతో సత్సంబంధాలు ఉన్న కొందరు సీనియర్లతో విరోధం ఉందని చెప్పాలి. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వచ్చినప్పుడు గత తొమ్మిది సంవత్సరాలుగా రెండు మూడు సార్లు సమీక్షలు జరిపారు తప్ప స్థానిక సర్పంచులను, ఎంపీటీసీలను, జెడ్పిటిసి లతో వ్యక్తిగత సమావేశాలు పెట్టి సమస్యలు తెలుసుకోలేదన్నారు. ఈ చర్చ పార్టీ సమ్మేళనంలో జోరుగా జరుగుతున్నది. వచ్చిన ముఖ్య అతిథి వెంకటేశ్వర్లు సైతం మంత్రి హరీష్ రావుకు మాత్రమే చెప్తారు. పార్టీ సమావేశాలకు పాత్రికేయులను అనుమతిస్తే తాము మాట్లాడే సమస్యలు పత్రికల ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి వెళ్లేటివి అని ఆవేదన చెందారు. గజ్వేల్ మండలంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ మధ్య సఖ్యత లేదు. కార్యక్రమాలకు హాజరైనా ఎడముఖం పెడ ముఖంతో ఉంటున్నారు. కొండపాక మండలంలో జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు భూమిరెడ్డి, దేవీ రవీందర్ జిల్లా మనస్పర్థలు ఉన్నాయని చెప్పాలి. తూప్రాన్ మనోహరాబాద్ లో జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మైపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, మధ్య సైతం గ్రూప్ తగాదాలు ఉన్నాయి. జగదేపూర్, వర్గల్, ములుగు, మండలాల్లో నేతల మధ్య తీవ్ర స్థాయిలో విభేదాలు ఉన్న వాటిని బయటపడనివ్వడం లేదు. 2018లో ఎన్నికైన ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిపై ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేకపోయారు. కనీసం నియోజకవర్గంలో ఉన్న ముఖ్య నాయకులతో సైతం సమావేశం ఏర్పాటు చేయకపోవడం సీనియర్లు అసంతృప్తి గురవుతున్నారు.

దుబ్బాక గడ్డపై తిరిగి బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక గడ్డపై తిరిగి బీఆర్ఎస్ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేస్తున్న అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్ని ప్రతి గడపకు చేర్చాలని మెదక్ ఎంపీ, సిద్దిపేట బీఆర్ఎస్ జిల్లాధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎంపీ అధ్యక్షతన దుబ్బాక మండలంలోని అప్పనపల్లి, పెద్దగుండవెల్లి గ్రామాల నడుమ ఉన్న కెనాల్ వద్ద భారత రాష్ట్ర సమితి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీలు వెంకటేశ్వర్లు (ఆత్మీయ సమ్మేళన సభకు పర్యవేక్షకులు),ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, దేశపతి శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు వెంకట నరసింహా రెడ్డి, మనోహర్, వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత ,డీసీసీబీ జిల్లా చైర్మన్ బక్కి వెంకయ్య, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్, భాస్కరచారి, ఏఎంసీ చైర్పర్సన్ చింతల జ్యోతి,పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాసం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పండారీ లక్ష్మణ్ రావ్,టీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, టీఆర్ఎస్ ఎస్వీ యువజన విభాగం నాయకులు తీపిరెడ్డి మహేష్ రెడ్డి హాజరయ్యారు. తొలుత బీఆర్ఎస్ పార్టీ జెండాను మెదక్ ఎంపీ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ఆత్మీయ సమ్మేళనలు ఏర్పాటు చేస్తే సమస్యలు తెలుసుకుని సులువుగా పరిష్కరించే అవకాశం ఉంటుందని, తద్వారా పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ చేకూరుతుందని పద్మనాభునిపల్లి సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు, మాజీ సర్పంచ్ ముక్కపల్లి శ్రీనివాస్,పెద్దగుండవెల్లి కార్యకర్త స్వామి, విజయ భాస్కర్ తో పాటు పలువురు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దుబ్బాక మండల గొర్రెకాపరులు సంఘం ఏర్పాటు కు కృషి చేయాలని మండల గొర్రెకాపరుల అధ్యక్షుడు రాజేశ్వర్ ,సంఘం సభ్యులు కోరగా ఎంపీ సానుకూలంగా స్పందించి తననిధుల నుంచి 5 లక్షలు రూ.. మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, ఎంపీటీసీలు రాం రెడ్డి, మంద చంద్రసాగర్, కనకయ్య, రామవరం మాధవి చంద్ర శేఖర్ రెడ్డి, 10 గ్రామాల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పార్టీ సీనియర్ నాయకులు, కర్మ సంఘం ఉపాధ్యక్షుడు తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రుద్రారం లింగం ఏఎంసీ డైరెక్టర్ తదితరులు ఉన్నారు

బీజేపీ నుంచి టీఆర్ఎస్‌లో చేరికలు

దుబ్బాక మండలం పోతారం గ్రామానికి చెందిన బిజెపి గ్రామ అధ్యక్షుడు నర్సగారి కిరణ్ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షుడు సుద్దాల దేవయ్య బీజేపీ పార్టీకి ఆదివారం రాజీనామా చేశారు. ఈ మేరకు మెదక్ పార్లమెంట్ సభ్యులు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్సీ ఆత్మీయ సమ్మేళన ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాధాకృష్ణ జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

మల్లన్న కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మెదక్ ఎంపీ

దుబ్బాక మండలంలోని రేకులకుంట మల్లన్న- కేతమ్మ కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయకమిటి ఎంపీని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం రాజక్కపేట నుండి బైక్ పై ర్యాలీ ద్వారా





ఆత్మీయ సమ్మేళనానికి చేరుకున్నారు. కార్యక్రమంలో రేకులకుంట చైర్మన్ శ్రీ రొట్టె రమేష్ ,ఎంపీపీ కొత్తపుష్పాలత కిషన్ రెడ్డి, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూ%శీ% రెడ్డి, పలువురు కౌన్సిలర్లు ,ప్రజాప్రజా ప్రతినిధులు ఉన్నారు.

మార్కంటి కుటుంబానికి ఎంపీ పరామర్శ

దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మర్కంటి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం పలువురి టీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకొని వారి కుటుంబసభ్యులను మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదివారం కలిసి పరామర్శించారు.అనంతర అధైర్య పడొద్దని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎంపీ వెంట జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పండరి రాజా లక్ష్మణ్ రావు, తీపిరెడ్డి మహేష్ రెడ్డి,గడ్డం యాదగిరి,రొట్టె రాజమౌళి పంతులు,బక్కి వెంకటయ్య, కోమటిరెడ్డి సంజీవరెడ్డి, గుర్రాల ప్రసాద్,కన్న తదితరులు పాల్గొన్నారు.

పాపన్న స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం ఉద్యమం







నవతెలంగాణ-మెదక్ డెస్క్

సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులంతా రాజ్యాధికారం కోసం ఉద్యమించడమే పాపన్న గౌడ్‌కు నిజమైన నివాళులు అని తెలంగాణ కల్లు గీత సంఘాల రాష్ట్ర కో కన్వీనర్ అంబటి బాలచందర్ గౌడ్, జిల్లా గౌరవాధ్యక్షులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్‌లు అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతిని దుద్దెడ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సామాన్యమైన కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన పాపన్న తన స్నేహితులతో కలిసి సైన్యం ఏర్పాటు చేసుకుని తెలంగాణలో గోల్కొండ కోటతో పాటు 35 కోటలను జయించారన్నారు. దాదాపు 30 ఏళ్ల రాజ్యపాలన చేసిన బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. మంచి పరిపాలన దక్షకుడిగా చరిత్రలో నిలిచారని, కులమత బేధాలు లేకుండా అందరితో కలిసి గ్రామ స్వరాజ్యాలను సృష్టించిన నాయకుడు పాపన్న అన్నారు. పాపన్న స్ఫూర్తితో నేటితరం శ్రామిక రాజ్యం కోసం బహుజనుల రాజ్యం కోసం పోరాడాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. సామాజిక న్యాయం ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల కనక రాజు గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అనగోని నర్సింలు గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లింగం గౌడ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మేరిండ్ల శ్రీనివాస్ గౌడ్, కల్లు గీత వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు హరి కిషన్ గౌడ్, భాస్కర్ గౌడ్, వెంకట్ గౌడ్, బెబ్బులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మెదక్ డెస్క్

ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన తెలంగాణ సాయుధ పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వర్ధంతి కౌండిన్య యూత్ అధ్యక్షుడు నరేష్ కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మిరుదొడ్డి మండల కేంద్రంలో గౌడ సంఘం కౌండిన్య యూత్ సభ్యులు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కౌండిన్య యూత్ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటయోధుడు సర్దార్ పాపన్న గౌడ్ అన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి, దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వంగ నవీన్ గౌడ్, అందే సతీష్ గౌడ్, కోశాధికారి స్వామి గౌడ్, సభ్యులు శేఖర్, లచ్చా గౌడ్, మురళి, శంకర్ , నాంపల్లి స్వామి, పర్శరాములు, నవీన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమకుల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైగౌడ సేన సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీల సామాజిక వర్గ నాయకుడు ఎమ్మెల్యేగా గెలిస్తేనే ఆయన ఆశయం నెరవేరినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల గౌడ సంఘం అధ్యక్షులు సిలే రాజయ్య, సిలే మల్లేశం, టీ. నరేష్, వై. కనకయ్య, డి. నరసయ్య, రంగు వెంకటేష్, డి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో మొక్కల కొనుగోలు

దళారులను నమ్మి మోసపోవద్దు

రైతుల వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తాం

ఫార్మర్ ప్రొడ్యూసర్ అధికారి కనరాజు



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఐకేపీ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు చేస్తున్నామని ఫార్మర్ ప్రొడ్యూసర్ అధికారి కనకరాజు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకునే క్రమంలో భాగంగా ఐకేపీ ఆధ్వర్యంలో మొక్కజొన్నలను కొనుగోలు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలానికి ఆనుకొని ఉన్న ఇతర మండలాల గ్రామాలలో రైతులు పండించిన మొక్కజొన్నలను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని ఆయన సూచించారు. ప్రభుత్వం కేటాయించిన ధరలు మొదటి రకానికి రూ.2100, రెండో రకానికి రూ.1980లు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. అదే మాదిరిగా రైతులు వ్యవసాయం సాగు చేసేందుకు వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు అద్దెకి ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. కొంతమంది అన్నదాతలు వ్యవసాయ పనిముట్లు కొనలేని స్థితిలో ఉన్నవారికి ప్రభుత్వం అందించే పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. దౌల్తాబాద్ ఐకేపీ ద్వారా 500 టన్నుల మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఐకేపీలోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ధాన్యం అమ్ముతామని సమాచారాన్ని తమకు అందించినట్లయితే తామే నేరుగా రైతు వద్దకు వెళ్లి కొనుగోలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. 739641 7398కు ఫోన్ చేసి పూర్తి సమాచారాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు.

పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-సిద్దిపేట : నేటి నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారులు చేశారు. జిల్లాలో 84 సెంటర్లలో 14193 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ నెల మూడు నుంచి పరీక్షల ప్రారంభం అవుతుండగా, ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. సైన్స్, తెలుగు, సంస్కృతం పరీక్షలకు మాత్రం అదనంగా మరో 20 నిమిషాలను విద్యార్థులకు ఇస్తూ, 12:50 వరకు పరీక్ష రాయించనున్నారు. 84 సెంటర్లకు 84 మంది సీఎస్‌లను, డీఓలను, అదనంగా ముగ్గురు డిఓ లను, ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, 10 సిట్టింగ్ స్కాడ్‌లను నియమించారు. 815 మంది ఇన్విజిలేటర్స్ విధులు నిర్వహించనున్నారు. 9 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. 9:35 వరకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌లో కూడా విద్యార్థులను పంపిస్తారు. పరీక్ష కేంద్రాలలో మంచినీరు, వెలుతురు సౌకర్యాలను కల్పిస్తున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

12 శాతం రిజర్వేషన్ హామిని బీఆర్ఎస్ నిలబెట్టుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మజార్ మాలిక్, నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడు వాహబ్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలో ఆదివారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నేపథ్యంలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని, ఇప్పటికీ కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. ఇఫ్తార్ విందు పేరిట వస్తున్న బీఆర్ఎస్ నాయకులను రిజర్వేషన్ హమీపై ఎక్కడి కక్కడ నిలదీయాలని కోరారు. ముస్లింలందరూ ఇకనైనా ఒకే తాటి పైకి రావాలని, ఇది మన హక్కుగా రిజర్వేషన్‌ను పోరాడి సాధించుకోవాలన్నారు. కొందరు ముస్లిం నాయకులు సిగ్గు లేకుండా బీఆర్ఎస్ నాయకుల దృష్టిలో పడేందుకు, రిజర్వేషన్ హామీ గురించి మాట్లాడకపోవడం దారుణమన్నారు. ముస్లింల అభివృద్ధి కోసం పాటు పడాల్సిన తంజీమ్ వారి స్వార్థ లాభం కోసం ఆలోచిస్తున్నారన్నారు. నిధులను కూడా తంజీమ్ నాయకులే పందికొక్కుల్లాగా దోచుకు తింటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులపై తంజీమ్ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇఫ్తార్ విందును ముస్లింలందరూ బహిష్కరించి, రిజర్వేషన్ కోసం అంతా కలిసి పోరాడుదామని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫాయాజ్, సలీం, గయాజుద్దీన్, అజ్మత్, రాషద్ పాల్గొన్నారు.

8న జరిగే రెడ్ల ఆత్మీయ సమ్మేళన సభ

నవతెలంగాణ-నంగునూరు

ఏప్రిల్ 8న సిద్దిపేట పట్టణంలోని బైరీ అంజయ్య గార్డెన్‌లో జరిగే రెడ్డి ఆత్మీయ సమ్మేళ సభను విజయవంతం చేయాలని రెడ్డి ప్రతినిధులు కోరారు. ఆదివారం నంగునూరు మండలం తిమ్మాయిపల్లి, వెంకటాపుర్ ముంద్రాయి, నర్మెట గ్రామాల్లో రెడ్డి సం ఘాల ఐక్య కార్యాచరణ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో పలు గ్రామాల్లోని రెడ్డి సంఘం సభ్యుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. అనంతరం సిద్దిపేట జిల్లా రెడ్డి ముఖ్య కార్యాచరణ కమిటీ సభ్యులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, రాజలింగారెడ్డి, లచ్చమ్మగారి రాంరెడ్డి, పలు గ్రామాల రెడ్డి సంఘాల సభ్యుల సమక్షంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నవీన్ రెడ్డి, నారాయణరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గాల్ రెడ్డి, నరసింహారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హుగ్గేల్లి రాములన్నకు ఘన సన్మానం



నవతెలంగాణ జహీరాబాద్

తన విజయానికి సంఘ సభ్యులందరూ సహకరించారని ఎం ఆర్ ఎఫ్ అధ్యక్షులు ఎంజి. రాములన్న అన్నారు. ఎం ఆర్ ఎఫ్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం గొల్ల కురుమ యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాములన్నకు సంఘం సభ్యులు ఘజమాల, పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రాములన్న మాట్లాడుతూ పలు సందర్భాలలో సంఘం సభ్యులు అందించిన తోడ్పాటును స్మరించుకున్నారు. టిడిపి నుంచి టిఆర్ఎస్ లోకి పార్టీ మారుతున్న సందర్భంతో పాటు ఇతర సమస్యలు ఎదురైన సందర్భంలో ఎంఆర్ఎఫ్ ఎన్నికల సందర్భంలో కూడా సంఘం సభ్యులు తన వెన్నంటే ఉన్నారని, అందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నాయకులు జి.భాస్కర్ మాట్లాడుతూ రాములన్న చేస్తున్న సామాజిక సేవను కొనియాడారు. రాములన్న అనే పేరు కంటే చిన్న పెద్దలందరికీ "అన్న"గానే ఈ ప్రాంత వాసులకు సుపరిచితుడు అన్నారు. పార్టీలకతీతంగా ఐక్యతను చాటాలన్నారు. టిఆర్ఎస్ కోహీర్ మండల అధ్యక్షులు నర్సింలు, మాజీ జెడ్పిటిసి సభ్యులు పండరినాథ్, సంఘ సభ్యులు శ్రీశైలం మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ అధ్యక్షునిగా గెలుపొందిన రాములన్నకు అభినందనలు తెలుపుతూ ఆయన చేస్తున్న సామాజిక సేవను కీర్తించారు. సన్మాన కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ జి.గుండప్ప, సంఘం సభ్యులు పాండు చిన్న హైదరాబాద్, తట్టు నారాయణ,రాజా రమేష్, మల్లేష్, మహేష్, పాండు, ప్రభు, నర్సిములు, బక్కన్న, రమేష్ బాబు, సుభాష్ కావేరి, శ్రీశైలం, అంజన్న, సర్పంచులు మారుతి, రాజశేఖర్, ఎంపీటీసీ లు శ్రీనివాస్ తట్టు నారాయణ ,మల్లేశం, తట్టు విశ్వనాథ్, బక్క ప్రభు, ఎంజి నర్సిములు, మొగులయ్య, రాములు, పులెందర్ గ్లొ కురుమ యాదవ సంఘం పెద్దలు తదితరులుపాల్గొన్నారు

ఘనంగా మట్టల ఆదివారం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి న్యూ బస్టాండ్ రుక్మిణి థియేటర్ పక్కన గల మరనాత విశ్వాస సమాజ మందిరంలో ఆదివారం మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ అమృత్ రాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసు క్రీస్తు మరణానికి ముందు ఆదివారం జరుపుకొనే ఈ శుభ సందర్భాన్ని పాస్టర్ అమృతరాజు భక్తులకు సవివరంగా ఏసుక్రీస్తు ప్రబోధనాలను వివరించారు. చిన్నపిల్లలు హెూసన్న జయము హెూసన్న జయము అని చిన్న బిడ్డలు ఆడి పాడి దేవుని స్తుతించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు, సంఘ పెద్దలు చిన్న బిడ్డలు సంతోషంగా పాల్గొనడం జరిగిందన్నారు.

ఆలయ నిర్మాణానికి ఐదు వేల విరాళం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో నిర్మించే శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం కొరక హైదరాబాద్‌కు చెందిన నెట్ క్రాకర్ కంపెనీకి చెందిన మురళీధర్ రూ.5 వేలను విరాళం అందజేసినట్లు సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు.

బాలికను ప్రేమించి.. పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-కొండాపూర్

బాలికను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన ఆదివారం కొండాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ వెంకటేశం కథనం ప్రకారం... తొగర్‌పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ పెద్ద కూతురు(17) ఇంటర్మీడియట్ చదువుతోంది. సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్‌లో తేర్పోల్ గ్రామానికి చెందిన ఫరీద్(22) తొగర్‌పల్లి బాలికతో పరిచయం పెంచుకున్నాడు. బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. మార్చి 31న రాత్రి తొగర్‌పల్లికి వచ్చి బాలికను తన పల్సర్ బండి మీద హైదరాబాద్ తీసుకెళ్తున్నాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఆదివారం మల్కాపూర్ గ్రామ శివారులో పోలీసులు ఫరీద్‌ను పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చాలీసా పారాయణ మహాయజ్ఞానికి శ్రీకారం

నవతెలంగాణ-గజ్వేల్

హనుమాన్ విజయోత్సవం నాటికి లక్ష హను మాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞానికి గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం శ్రీకారం చుట్టింది. ఆదివారం ఇందుకు సంబంధించిన సంబం ధించిన కరపత్రాలను సత్యసాయిబాబా మందిరంలో ఆవిష్కరించారు. అనంతరం అందరూ హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీరామకోటి భక్త సమాజం ఏర్పాటు చేసినట్లు అని అన్నారు. అనంతరం సామాజిక సమరసన జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ అద్భుత కార్యక్రమానికి రామకోటి రామరాజు శ్రీకారం చుట్టడం ఆయన భక్తికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో: జగ్గారి శ్రీహరి, మాలే శంకరయ్య, రాచకొండ శ్రీనివాస్, గుంటుకు శ్రీను, మంగలపల్లి హనుమంతు, సంగని



మధుబాబు, లక్ష్మణచారి, కర్లాల గణేష్, పాతరాజు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే చిన్న రాష్ట్రాల ఏర్పాటు

నవతెలంగాణ-గజ్వేల్

ప్రపంచ మేధావి నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూర్తి తోనే చిన్న రాష్ట్రాల స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాపూర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ సచివాలయ ప్రారంభ సన్నాక సమావేశం ఈ నెల 4న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమన్నారు. నూతనంగా నిర్మించిన సచివాలయానికి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు నామకరణం చేయడం, తెలంగాణ నడిబొడ్డున బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. స్వరాష్ట్ర పాలనలో ఆత్మగౌరవం, సబ్బండ వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని



ప్రతిబింబిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభినవ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు భైరం శివకుమార్, అంబేద్కర్ ఈస్ట్ చిప్పల యాదగిరి, నర్సింలు, భాను, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింలు, మతిన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన కుటుంబాలకు అండగా బీఎస్పీ

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని రాయవరం గ్రామానికి చెందిన బక్కోళ్ల కనకవ్వ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ గజ్వెల్ నియోజకవర్గ నాయకులు రాయవరం గ్రామానికి చేరుకుని కనకవ్వ కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతరం వారి కుటుంబానికి 50 కిలోల సన్నబియ్యం, కిరాణం సరుకులు అందిం చారు. ప్రతి కుటుంబానికి బిఎస్పీ అండగా ఉంటుందన్నారు. బిఎస్పీ అంటేనే బహుజ నుల కుటుంబమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ఓంప్రకాష్, నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కరుణాకర్, నియోజకవర్గ



ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, ప్రధాన కార్యదర్శి మొండి కరుణాకర్, జగదేవపూర్ మండల నాయకులు యాదగిరి, కరుణాకర్, కిరణ్, కరుణాకర్, కిషన్ తదితరులు ఉన్నారు.

అధ్యయనం-పోరాటం నినాదంతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావం

- 4, 5, 6వ తేదీలలో సిద్దిపేటలో రాష్ట్ర కమిటీ సమావేశాలు

నవ తెలంగాణ - సిద్దిపేట

1970లో అధ్యయనం-పోరాటం నినాదంతో శాస్త్రీయ విద్యా విధానం కోసం నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంది. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటి సమావేశాలు ఏప్రిల్ 4,5,6 తేదీలలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు. విద్యా వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతుంది ఎస్ఎఫ్ఐ. దేశ రక్షణ కొరకు విచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా నిరంతరం కృషి చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా గలమెత్తి విద్యార్థులను చైతన్య వరుస్తూ ఉద్యమిస్తుంది. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యను కాషాయకరణ చేసే దిశగా అడుగులు వేస్తుందనీ, బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం ఈ విద్యారంగాన్ని సమూలంగా మార్చే ప్రయత్నం చేస్తుందనీ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నారు. విదేశీ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ, రెడ్ కార్పేట్ వరుస్తూ, వాటిని ఆహ్వానిస్తూ, పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర మరింత వేగవంతం చేస్తుందనీ విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు. రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్న, ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదనీ, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఉన్నత చదువులకు వెళ్లకుండా అడ్డుకుంటుందనీ కలెక్టరేట్ల ముట్టడి, ధర్నాలు నిర్వహించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని చెబుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడాన్ని



వ్యతిరేకిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు తీసుకొస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటి సభ్యులు, ఈ సమావేశాలకు సుమారు 200 మంది నాయకులు హాజరవుతారు. ఈనెల 4 నుండి 6వ తేదీ వరకు భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశాలు సిద్దిపేటలో జరగనుండగా ఏర్పాట్లను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్ లు ఆదివారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలో శివమ్స్ బాంకెట్ హాల్లో నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ సమావేశాలకు 33 జిల్లాల నుండి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్తు విద్యా రంగం గురించి చర్చించబోతునట్లు తెలిపారు. సమస్యలపై భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయడానికి ఈ సమావేశం వేదిక కానుందనీ అన్నారు. ఏర్పాట్లను జిల్లాఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శులు కర్రోల్ల నవీన్, చెప్యాల సంతోష్, నాయకులు ఆంజనేయులు, భాను, రాఘవ, రోహిత్ పరిశీలించారు.

ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్వర్యంలో శేఖర్ గుప్తాకు సన్మానం

నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్‌లో ఆదివారం బీఆర్ఎస్ యువ నాయకుడు ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సి సంతోష్ అధ్వర్యంలో సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తాకు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎన్‌సి సంతోష్ మాట్లాడుతూ గుడాల శేఖర్ గుప్తా సమాజ సేవకుడు సారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రిపోర్టర్‌గా బాధ్యతలు చేపట్టి అందరికీ చేరువ అయిన శేఖర్ గుప్తా జన్మదినం సందర్భంగా ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్వర్యంలో శేఖర్ గుప్తాకు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, బిక్షపతి, సీనియర్ పాత్రికేయులు వెంకటేశం, ఉత్తునూరి సంపత్, దయానంద్ రెడ్డి, మురళి, గాడిపల్లి బలరాం, వినయ్, ప్రభు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

స్వాగత సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్ : తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో 125 అడుగుల చారిత్రతత్మకమైన డాక్టర్ బి.అర్.అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు, తెలంగాణ నూతన సచివాలయానికి డాక్టర్ అంబేద్కర్ పేరు పెట్టడాన్ని స్వాగతిస్తూ దళిత సంఘాల అధ్వర్యంలో ఈ నెల 4 న రవింద్ర భారతిలో జరగనున్న స్వాగత సభను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కోరారు .అదివారం గజ్వేల్‌లో స్వాగత సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ బాబా సాహెబ్ గారి 125 అడుగుల విగ్రహన్ని ప్రతిష్టించడం అనేది దళితుల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తూ దళితుల ఆత్మస్థైర్యం పెరగనుందన్నారు.ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, సీనియర్ దళిత నాయకులు కృష్ణ, సత్యం, నర్సన్న, రామచంద్రం పాల్గొన్నారు.